

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 290 | పేజీలు 14 | వెల 4/- | ఆదివారం 9 నవంబర్ 2025



# అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్ధే లక్ష్యం

## - పారిశ్రామిక విప్లవానికి సీఎం చంద్రబాబు నాంది

*"రాష్ట్ర అభివృద్ధి రథాన్ని మరింత వేగంగా నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో మైలురాయిని నెలకొల్పారు. శనివారం ఆయన చేతుల మీదుగా కుప్పం నియోజకవర్గంలో 7 పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన జరగగా, ఏకంగా రూ. 2,203 కోట్ల పెట్టుబడులు, 22,330 కొత్త ఉద్యోగాలు కుప్పానికి వరంగా మారాయి. త్వరలోనే మరో 8 పరిశ్రమలు రూ. 6,339 కోట్ల పెట్టుబడులతో రానున్నాయని ప్రకటించిన సీఎం "ప్రతి కుటుంబం ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలి, ప్రతి యువకుడు ఏఐ నిపుణుడిగా నిలవాలి" అనే తన విజన్‌తో కొత్త దిశ చూపించారు. కుప్పం ఇప్పుడు కేవలం ఒక నియోజకవర్గం కాదు.. ఇది రాయలసీమ పునరుజ్జీవానికి చిహ్నం, పరిశ్రమల ప్రగతికి కేంద్రం, మహిళా శక్తికి కొత్త వేదిక. గ్రీన్ మొబిలిటీ, స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరోస్పేస్ సిటీ వంటి ఆవిష్కరణలతో కుప్పం నుంచి అభివృద్ధి శబ్దం మార్మోగుతోంది. "సంక్షేమం – అభివృద్ధి రెండూ ఒకే దారిలో నడుస్తాయి" అని చెబుతూ చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్నారు."*

- ❑ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ద్వారా వేగవంతమైన అనుమతులు
- ❑ కుప్పంలో 7 పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం
- ❑ రూ.2,203 కోట్ల పెట్టుబడులు, 22 వేలకుపైగా ఉద్యోగాలు
- ❑ 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్'తో కొత్త పారిశ్రామిక యుగం
- ❑ మహిళా శక్తి భవన్‌తో 4,000 మందికి ఉపాధి
- ❑ గ్రీన్ మొబిలిటీ, స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ ప్రాజెక్టులకు శ్రీకారం
- ❑ సంక్షేమం, పరిశ్రమ, పచ్చపరిసరాలు.. మూడు దిశల్లో కుప్పం అభివృద్ధి
- ❑ త్వరలో 8 పరిశ్రమలు, రూ.6,339 కోట్లతో మరిన్ని పెట్టుబడులు: సీఎం చంద్రబాబు





## నిబద్ధతతో పని చేయండి.. ప్రజల మధ్య ఉండండి

### - సీఎం చంద్రబాబు స్పష్టం

- ❑ వారానికి ఒకరోజు ప్రజా వేదిక కార్యక్రమం తప్పనిసరి
- ❑ నియోజకవర్గం - జిల్లా - రాష్ట్ర స్థాయిలో సమస్యల పరిష్కారం క్రమం
- ❑ ప్రజావేదికలో ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవ్వాలి
- ❑ పార్టీ శ్రేణులతో సమన్వయం, సీనియర్లకు గౌరవం అవసరం
- ❑ వైసీపీ తప్పుడు ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలి
- ❑ పార్టీ బలోపేతం కోసం గ్రామ, వార్డు స్థాయిలో చైతన్యం పెంపు
- ❑ కూటమి పార్టీలతో సమన్వయం, నామినేటెడ్ పోస్టులు త్వరగా భర్తీ చేయాలి
- ❑ పార్టీ కార్యాలయ విభాగాల సమీక్షా సమావేశంలో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

## కళ్యాణదుర్గంలో ఘనంగా శ్రీ భక్త కనకదాస జయంతి

- ❑ ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి నారా లోకేష్ ప్రధాన
- ❑ 9 అడుగుల శ్రీ భక్త కనకదాస కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ
- ❑ బైపాస్ సర్కిల్‌కు శ్రీ భక్త కనకదాస సర్కిల్‌గా నామకరణం
- ❑ వేలాది మంది మహిళలు, స్థానికులతో మంత్రి ర్యాలీ
- ❑ ప్రాంతీయ నేతలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు ఉత్సవంలో పాల్గొన్నారు
- ❑ సామాజిక, సాంస్కృతిక మహోత్సవంగా స్వీకరించిన ప్రజలు



## రాష్ట్రాలు బలోపేతమైతేనే దేశాభివృద్ధి సాధ్యం!



- లీడర్‌షిప్ ట్రాక్ రికార్డ్.. అభివృద్ధికి నెరవేర్చే బాట
- కేంద్ర-రాష్ట్ర సమన్వయం.. పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్
- అవినీతిరహిత, కమిట్ మెంట్ లీడర్ షిప్ వల్లే బీహార్ అభివృద్ధి
- ఏపీ, బీహార్, గుజరాత్ మోడల్‌తో దేశానికి దిశానిర్దేశం
- గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి దిగ్గజాలను ఆకర్షించడం
- సమర్థ నాయకత్వం + అవినీతి రహిత పాలన = బీహార్ అభివృద్ధి
- యువతకు అవకాశం.. కొత్త ఉద్యోగాలు, కొత్త ఆశలు
- విశాఖలో ప్రతిష్టాత్మక పార్టనర్‌షిప్ సమ్మిట్
- ప్లాన్ 2047.. ఆంధ్రప్రదేశ్‌ను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడం
- ఎన్నికలలో ప్రజల నమ్మకం.. అభివృద్ధికి సూపర్ ఫ్యాక్టర్
- బీహార్ పారిశ్రామికవేత్తలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశాల్లో మంత్రి లోకేష్

# అన్ని రంగాల్లో రాష్ట్రాభివృద్దే లక్ష్యం

## - పారిశ్రామిక విప్లవానికి సీఎం చంద్రబాబు నాంది

- పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ద్వారా వేగవంతమైన అనుమతులు
- కుప్పంలో 7 పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు
- రూ.2,203 కోట్ల పెట్టుబడులు, 22 వేలకుపైగా ఉద్యోగాలు
- 'వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్'తో కొత్త పారిశ్రామిక యుగం
- మహిళా శక్తి భవన్‌తో 4,000 మందికి ఉపాధి
- గ్రీన్ మొబిలిటీ, స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ ప్రాజెక్టులకు శ్రీకారం
- సంక్షేమం, పరిశ్రమ, పచ్చపరిసరాలు.. మూడు దిశల్లో కుప్పం అభివృద్ధి
- త్వరలో 8 పరిశ్రమలు, రూ.6,339 కోట్లతో మరిన్ని పెట్టుబడులు: సీఎం చంద్రబాబు

**అమరావతి, నవంబర్ 8(ఎల్లో సింగం):**
అన్ని రంగాల్లోనూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా పెట్టుబడుల్ని ఆకర్షించేందుకు , పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు వివరించారు. అలాగే చిత్తూరు జిల్లాలో వెనుకబడిన కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. అమరావతి నుంచి వర్చువల్ విధానంలో కుప్పంలో 7 పరిశ్రమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. హిందాల్కో, శ్రీజా డైరీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్వీఎఫ్ సోయా, మదర్ డైరీ, ఇ-రాయస్ ఈవీ, అలీప్ పరిశ్రమలు కుప్పంలో రూ. 2,203 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. తద్వారా 22,330 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. ఈ ఏడు సంస్థలకు 241 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. పరిశ్రమల శంకుస్థాపన సందర్భంగా స్థానిక ప్రజలు, పలు సంస్థల ప్రతినిధులతో ఆన్ లైన్ ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని, తన అధ్యక్షతన జరుగుతున్న రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన ఆమోదం ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలో కుప్పం నియోజకవర్గానికి రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు రాబోతున్నాయని, వీటి రాకతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 43 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాయలసీమ జిల్లాల్లో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నట్టు సీఎం చెప్పారు. స్థానికంగా ఉన్న యువతకు స్కిల్ డెవలప్మెంట్ కల్పించేలా హిందాల్కో సంస్థ యూనిట్‌ను ఏర్పాటు చేయనుందని సీఎం తెలిపారు. రూ.586 కోట్లతో శిక్షణా టెక్నికల్ శిక్షణా కేంద్రాన్ని హిందాల్కో నెలకొల్పనుంది. రూ. 290 కోట్ల వ్యయంతో సమీకృత డెయిరీ, పశుమేత ప్లాంట్ ను శ్రీజా డెయిరీ సంస్థ ఏర్పాటు చేయనుందని.. తద్వారా స్థానిక మహిళలకు, పాడి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. డెయిరీ ప్రోటీన్ తయారీ కోసం ఏస్ ఇంటర్నేషనల్ రూ.525 కోట్ల పెట్టుబడిని పెట్టనుందని వెల్లడించారు. ఇక స్థానికంగా 2 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించేలా ఎస్వీఎఫ్ సోయా సంస్థ రూ.373 కోట్ల వ్యయంతో ప్లాంట్ ను ఏర్పాటు చేయనుంది. పండ్లు ఉత్పత్తి చేస్తున్న రైతులకు ప్రయోజనం కల్పించేందుకు మదర్ డైరీ సంస్థ రూ.260 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. జ్యూస్, జామ్, పల్ప్ యూనిట్ ను మదర్ డైరీ ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. ఎలక్ట్రిక్ ఆటోలు, ద్విచక్ర వాహనాలు తయారీ సంస్థ ఇ-రాయస్ ఈవీ అడ్వాన్స్ ఎలక్ట్రిక్ వెహికిల్ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేస్తోందని రూ.200 కోట్లతో ప్లాంట్ ప్రారంభం కానుందని తెలిపారు. గ్రీన్ మొబిలిటికి కేంద్రంగా కుప్పం మారుతుందని అన్నారు. స్వయం సహాయ సంఘాలకు చెందిన మహిళా పారిశ్రామికవేత్తలకు ఉపకరించేలా రూ.27 కోట్ల తో పారిశ్రామిక పార్కును అలీప్ సంస్థ ఏర్పాటు చేయనుందన్నారు. 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే ఈ మహిళా శక్తి భవన్‌లో 4 వేల మంది మహిళలకు ఉపాధి, శిక్షణ అవకాశాలు కలుగుతాయని అన్నారు.



### మంచి పబ్లిక్ పాలసీలు చరిత్రను తిరగరాస్తాయి..

కుప్పం నియోజకవర్గానికి చెందిన ప్రజలతో సీఎం మాట్లాడుతూ "ప్రతి మహిళ, ప్రతి యువత ఒక పారిశ్రామికవేత్త కావాలి. పిల్లలకు ఎంత ఆస్తి ఇచ్చారన్నది ముఖ్యం కాదు. ఉన్నత విద్య ద్వారానే ప్రయోజకత్వం వస్తుంది. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వన్ ఫ్యామిలి -వన్ ఎంటర్ ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణులు అనే పాలసీలు చరిత్రను తిరగరాస్తాయి. ప్రతి పరిశ్రమా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవాలి. 100 శాతం సౌర విద్యుత్ వినియోగించుకునే నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తున్నాం. తమిళనాడు, కర్ణాటకలకు అనుసంధానంగా ఉన్న కుప్పానికి అభివృద్ధి అవకాశాలు ఉన్నాయి. కుప్పం నుంచి వివిధ ప్రాంతాలను అనుసంధానం చేసేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. ఎయిర్ కనెక్టివిటీ పెంచుతాం. అలాగే బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, లాజిస్టిక్స్, ఫుట్ వేర్, ఇన్నోవేషన్ హబ్ గా కుప్పం రూపు దిద్దుకోనుంది. పబ్లిక్ పాలసీలతో చరిత్రను తిరగరాయవచ్చు. వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్, వన్ ఫ్యామ్లీ-వన్ ఏఐ నిపుణుడు అనే పాలసీలు విస్తృత అవకాశాలు కల్పిస్తాయి.
స్థానిక ఉత్పత్తులను..స్థానికంగా ఉన్న వనరులను వినియోగించుకునే అవకాశాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను." అని సీఎం అన్నారు.

### సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

"కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ ను అమలు చేశాం. ప్రజల జీవన ప్రమాణాలను పెంచాం. రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి. హంద్రీ నీవా ద్వారా నీటిని కుప్పం వరకు తీసుకువచ్చి అందరి కలను నిజం చేసి చూపించాం. భవిష్యత్ లో కుప్పానికి తాగు, సాగు నీటి సమస్య ఉండదు. మనం తీసుకునే ఆహారం, ఆలోచన విధానంపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. ఇప్పటికే టాటా సంజీవని ద్వారా 57,545 ఆరోగ్య సేవలు అందించాం. కుప్పం పరిధిలో 400 ఇ-సైకిళ్ల ను స్వయం సహాయ సంఘాలకు చెందిన సభ్యులకు ఇచ్చాం. స్వర్ణ కుప్పం సాధనలో భాగంగా చెత్త సేకరణకు 130కి పైగా ఎలక్ట్రిక్ సీఎన్జీ ఆటోలు వినియోగంలోకి తెచ్చాం.కుప్పం సెంట్రల్ పార్క్, వచ్చే ఏడాదిలో డీకే పల్లి పార్క్, మోడల్ బస్ స్టేషన్, ఎన్టీఆర్ స్పోర్ట్ కాంప్లెక్స్ సిద్ధం అవుతాయి. వచ్చే ఏడాది మార్చి కల్లా రాష్ట్రంలోనే తొలి జీరో-ల్యాండ్‌ఫిల్ నియోజకవర్గంగా కుప్పం నిలుస్తుంది. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ నిషేధించాం. నెట్-జీరోనే లక్ష్యంగా ముందుకెళు_న్నామని" సీఎం చంద్రబాబు తెలిపారు.

### స్థానికులతో ముఖ్యమంత్రి ముఖాముఖి

అంతకుముందు కుప్పం స్థానిక రైతులు, ప్రజలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ గా మాట్లాడారు. పరిశ్రమలు స్థాపించడం ద్వారా తమకు ఉపాధి కల్పించినందుకు ముఖ్యమంత్రికి కుప్పం వాసులు ధన్యవాదాలు తెలిపారు. కుప్పానికి ఈ స్థాయిలో పరిశ్రమలు వస్తాయని కలలో కూడా అనుకోలేదని, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల రాకతో తమ ఉత్పత్తులను స్థానికంగా విక్రయించే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రికి రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సహా తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో మంత్రి లోకేష్ 71వ రోజు ప్రజాదర్బార్

- ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి
- అన్ని విధాల అండగా ఉంటామని భరోసా
- స్థానిక సమస్యలకు ప్రత్యక్ష స్పందన
- ప్రజల కోరికలకు పూర్తి స్థాయి మద్దతు


**కళ్యాణదుర్గం, నవంబర్ 8(ఎల్లో సింగం):**
అనంతపురం జిల్లా రెండు రోజు పర్యటనలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. కళ్యాణదుర్గం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద 71వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతిఒక్కరిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. బతుకుదెరువు కోసం మస్కట్ వెళ్లిన తన సోదరి షేక్ జుబేదా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, సరైన తిండి లేక అనారోగ్యం పాలైన ఆమెను క్షేమంగా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని గుంతకల్లుకు చెందిన షేక్ షబానా మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన ఇద్దరు కుమార్తెల ఉన్నత చదువుల కోసం ఆర్థికసాయం అందించాలని అనంతపురానికి చెందిన మదమంచి ప్రవీణ్ కుమార్ మంత్రి నారా లోకేష్ కలసి కోరారు. కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా ఉప్పరపల్లిలో తాను ఐదు సెంట్ల ఇంటి స్థలాన్ని కొనుగోలుచేశానని, అయితే రామకృష్ణారెడ్డి, కుమారస్వామిరెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్యపూరితంగా తన స్థలాన్ని ఆక్రమించారని పుట్టపర్తి మండలం గువ్వలకుంటపల్లి గ్రామానికి చెందిన ఈ.సురేంద్ర రెడ్డి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం మౌక్తికాపురంలోని గత 40 ఏళ్లుగా 110 ముస్లిం మైనార్టీ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. తమ గ్రామానికి చెందిన 4.86 ఎకరాల స్మశాన స్థలాన్ని ముద్దినాయనపల్లికి చెందిన ఈ.అశోక్ ఆక్రమించి తప్పుడు పత్రాలతో ఆన్ లైన్ లో నమోదు చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది మంత్రి లోకేష్ ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.






# నిబద్ధతతో పని చేయండి.. ప్రజల మధ్య ఉండండి

## - సీఎం చంద్రబాబు స్పష్టం



- వారానికి ఒకరోజు ప్రజా వేదిక కార్యక్రమం తప్పనిసరి
- నియోజకవర్గం - జిల్లా - రాష్ట్ర స్థాయిలో సమస్యల పరిష్కారం క్రమం
- ప్రజవేధికలో ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవ్వాలి
- పేదల సేవలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో ప్రతి నేత పాల్గొనాలి
- పార్టీ శ్రేణులతో సమన్వయం, సీనియర్లకు గౌరవం అవసరం
- ఫేక్ ప్రచారం పట్ల నాయకులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- వైసీపీ తప్పుడు ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలి
- పార్టీ బలోపేతం కోసం గ్రామ, వార్డు స్థాయిలో చైతన్యం పెంపు
- కూటమి పార్టీలతో సమన్వయం, నామినేటెడ్ పోస్టులు త్వరగా భర్తీ చేయాలి
- పార్టీ కార్యాలయ విభాగాల సమీక్షా సమావేశంలో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

**మంగళగిరి, నవంబర్ 8(ఎల్లో సింగం):**
ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ చేరేలా పార్టీ నాయకులు సమన్వయం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లోని పార్టీ కార్యాలయ విభాగాలతో ఆయన నిర్వహించిన సమీక్షా సమావేశంలో కీలక సూచనలు చేశారు. పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యల పరిష్కారం, నాయకుల బాధ్యతలపై ముఖ్యమంత్రి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పేదల సేవలో భాగంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంతో పాటు కార్యకర్తల బీమా, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో కూడా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. పార్టీ కార్యకర్తల బీమాకు సంబంధించిన లెటర్లు ఇంకా అందించని వారి వివరాలను సేకరించి తనకు అందజేయాలన్నారు.

"పేదలకు సేవలో" కార్యక్రమానికి క్రమం తప్పకుండా తాను హాజరవుతున్నానని, నాయకులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ప్రజా సేవలో నేతలు నిబద్ధతతో వ్యవహరించాలని, ప్రభుత్వ కార్యక్రమాలకు నాయకులు తప్పనిసరిగా హాజరై ఫీల్డ్‌లో ఉండాలని స్పష్టం చేస్తూ, ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని గుర్తుచేశారు.

ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. నిన్న రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి అనూహ్య స్పందన, విశేష ఆదరణ లభించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రతి నాయకుడు ప్రత్యేక సమయం కేటాయించాలని కోరారు. ఇక నుండి ప్రతి ప్రజాప్రతినిధి వారంలో ఒకరోజు ఖచ్చితంగా ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించాలి. అర్జీల పరిష్కారాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాకు నియమించిన ఇంఛార్జి మంత్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్న గ్రీవెన్స్ వివరాలను తెప్పించుకొని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలని, నియోజకవర్గ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయిలో, అక్కడా పరిష్కారం చూపకపోతే రాష్ట్ర స్థాయిలో పరిష్కారం చూపించే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు. పార్టీ నేతలు జవాబుదారీతనంతో వ్యవహరిస్తే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం రెట్టింపు అవుతుందని ఆయన అన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఉన్న పార్టీ శ్రేణులను పక్కనబెట్టి కొత్తగా వైసీపీ నుండి వచ్చిన వారికి కొందరు ఎమ్మెల్యేలు ప్రాధాన్యత ఇస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని, క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని, సీనియర్లను, పార్టీ శ్రేణులను పక్కనబెట్టి కొత్తగా బయట నుంచి వచ్చిన వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. ఎమ్మెల్యేలకు నచ్చిన కార్యకర్తలే కాకుండా పార్టీలోని సీనియర్స్‌ను కూడా కలుపుకొని పోవాలని సూచించారు. ప్రతి రోజు కార్యాచరణను అమలు చేసి, వారానికోసారి విశ్లేషించి, నెలకోసారి సమీక్షించి, ప్రజల అభిప్రాయాన్ని బట్టి నిర్ణయాలు తీసుకుంటున్నానని, ప్రతిఒక్కరి పనితీరుకు సంబంధించిన సమాచారం తన వద్ద ఉందని చంద్రబాబు తెలిపారు.

వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు సూచించారు. పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం వల్ల పేదలకు నాణ్యమైన వైద్యం అందడంతో పాటు పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు. శరవేగంగా మెడికల్ కాలేజీలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అసత్యాలతో అడ్డుకునేందుకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొంథా తుఫాను సమయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు, ప్రజలకు అండగా నిలబడితే జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నాడన్నారు.

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం గ్రామ, వార్డు స్థాయిలో పార్టీ శ్రేణులను చైతన్యం చేయడంపై నాయకులు దృష్టి సారించాలని కోరారు. కూటమి నాయకులతో సమన్వయం, పార్టీలో క్రమశిక్షణ, సేవా దృక్పథంతో వ్యవహరించడం ద్వారా ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని మరింత బలపరచాలని సూచించారు. కూటమిలోని పార్టీలతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అదే విధంగా ట్రస్ట్ బోర్డ్ కమిటీలను కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో పార్టీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.









సీఎం చంద్రబాబు నాయుడు శనివారం ఉత్సాహంగా టీడీపీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఆయన రాకతో హర్షధ్వానాలు చేశారు. సమస్యలతో వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ, వారి అర్జీలను వ్యక్తిగతంగా స్వీకరించారు. ప్రతి ఒక్కరి మనోభావాలు ఆలకిస్తూ, వారికి తగిన భరోసా ఇచ్చారు. ప్రత్యేకంగా దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, సీఎం వారిని ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఇవ్వాలని పలువురు నేతలు కోరగా, చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. సమావేశం చివరలో, ఆయనతో సెల్ఫీలు తీసుకునేందుకు పెద్ద ఎత్తున అభిమానులు, నేతలు ఆసక్తి చూపారు - కార్యాలయం అంతా ఉత్సాహభరిత వాతావరణంతో మార్మోగిపోయింది.



# రాష్ట్రాలు బలోపేతమైతేనే దేశాభివృద్ధి సాధ్యం!

## - బీహార్ పారిశ్రామికవేత్తలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశాల్లో మంత్రి నారా లోకేష్

- **లీడర్‌షిప్ ట్రాక్ రికార్డ్.. అభివృద్ధికి నెరవేర్చే బాట**
- **కేంద్ర-రాష్ట్ర సమన్వయం.. పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్**
- **అవినీతిరహిత, కమిట్ మెంట్ లీడర్ షిప్ వల్లే బీహార్ అభివృద్ధి**
- **ఏపీ, బీహార్, గుజరాత్ మోడల్‌తో దేశానికి దిశానిర్దేశం**
- **గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి దిగ్గజాలను ఆకర్షించడం**
- **సమర్ధ నాయకత్వం + అవినీతి రహిత పాలన = బీహార్ అభివృద్ధి**
- **యువతకు అవకాశం.. కొత్త ఉద్యోగాలు, కొత్త ఆశలు**
- **విశాఖలో ప్రతిష్టాత్మక పార్టనర్‌షిప్ సమ్మిట్**
- **ప్లాన్ 2047.. ఆంధ్రప్రదేశ్‌ను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడం**
- **ఎన్నికలలో ప్రజల నమ్మకం.. అభివృద్ధికి సూపర్ ఫ్యాక్టర్**




**పాట్నా, నవంబర్ 8(ఎల్లో సింగం):** రాష్ట్రాలు బలోపేతమైతేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పాట్నాలో బీహార్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ భేటీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. దేశప్రజలు ప్రధానిగా సరైన సమయంలో సరైన నేతను ఎన్నుకున్నారు. దీంతో గత పదేళ్లుగా భారతదేశం అనూహ్యంగా అభివృద్ధి చెందింది. అదేవిధంగా బీహార్ కూడా నితీష్ కుమార్‌కు ముందు, తర్వాత అన్నవిధంగా అభివృద్ధి సాధించింది. సమర్థవంతమైన నాయకుడివల్లే బీహార్ అభివృద్ధి సాధిస్తోంది. లీడర్ షిప్ ట్రాక్ రికార్డుతోపాటు శాంతిభద్రతలు, మహిళల భద్రత, అవినీతి రహిత పాలనే ఇందుకు కారణం. కేంద్ర, రాష్ట్ర సత్సంబంధాల విషయంలో ఎపి, బీహార్ లకు సారూప్యతలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ బులెట్ సర్కారు కారణంగా వేగవంతంగా అభివృద్ధి చెందుతోంది. చిన్న రాష్ట్రమైనప్పటికీ ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం వల్లే మా రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయి.

భారత్‌లో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఎపికి రావడానికి ప్రధాని మోడీతోపాటు కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీవైష్టవ్‌ల సహకారం కూడా కీలకంగా ఉంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పాజిటివ్ లీడర్ షిప్, టాక్సేషన్‌లో మార్పుల కారణంగా కేవలం 12నెలల్లో ఎపికి గూగుల్ సంస్థను రప్పించగలిగాం. అలాగే దేశంలో అతిపెద్ద ఉక్కుపరిశ్రమను ఆర్సెలర్స్ మిట్టల్ ఎపిలో ఏర్పాటు చేయబోతోంది. వారిని రాష్ట్రానికి ఆహ్వానించినపుడు మూడు ప్రధాన సమస్యలు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధానితో మాట్లాడటంతో వెనువెంటనే ఆ మూడు సమస్యలు పరిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్‌ను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఇందుకోసం మా ముఖ్యమంత్రి విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించి, లక్ష్యాలను నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం పిపిఎలను రద్దుచేయడం వల్లే ఈసారి పెట్టుబడుల సాధనకు పదిరెట్లు కష్టపడాల్సి వస్తోంది. రాష్ట్రాలు వేగవంతమైన అభివృద్ధి సాధించాలంటే లీడర్ షిప్ ట్రాక్ రికార్డుతోపాటు ప్రభుత్వాల కొనసాగింపు కూడా ముఖ్యం. గుజరాత్, ఒరిస్సా రాష్ట్రాల ప్రభుత్వాల కొనసాగింపు వల్ల పెద్దఎత్తున అభివృద్ధి సాధించాయి. గత ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాపై ఎంతో నమ్మకంతో 94శాతం సీట్లతో మమ్మల్ని గెలిపించారు. ఎపిలో యువతకు ఉద్యోగాలు కల్పించడం ప్రస్తుతం మా ముందున్న ప్రధాన లక్ష్యం. ఇందుకోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. త్వరలో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహించబోతున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీహార్ ఇండస్ట్రీ అసోసియేషన్ నాయకులు రాంజీ, గోయంకా, మాజీ ఎంపి జివిఎల్ నరసింహారావు, రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు, బీహార్ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

### ఏపీలో వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్ లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం

పాట్నాలో బీహార్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీహార్ లో మొదటిసారి పర్యటిస్తున్నానని, ఏపీ మంత్రిగా బీహార్ కు రాలేదని భారతీయుడిగా వచ్చానన్నారు. ప్రధాని మోడీ, సీఎం నితీష్ సమర్ధ నాయకత్వంపై నమ్మకముందన్నారు. బీహార్‌లో ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఇక్కడి ప్రజలను కోరేందుకు వచ్చాను. ఏపీలో అభివృద్ధి కోసం ఎన్డీయేను 94శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు గెలిపించారు. బీహార్‌లో కూడా ఇదే విధమైన ఫలితాలు పునరావృతం కావాలని కోరుకుంటున్నాను. ఎన్డీయే భాగస్వామిగా, దేశ పౌరుడిగా ఇది నా బాధ్యత. ఏపీలో వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్ లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. ఇక్కడ ప్రతిపక్షం ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం అని మాట్లాడుతున్నారు. ఇది సాధ్యం కాదు. బీహార్ లో మరోసారి ఎన్డేయే విజయం సాధిస్తుందని అన్నారు.












# కళ్యాణదుర్గంలో ఘనంగా శ్రీ భక్త కనకదాస జయంతి

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి నారా లోకేష్ ప్రధాన**
**- 9 అడుగుల శ్రీ భక్త కనకదాస కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ**
**- బైపాస్ సర్కిల్‌కు శ్రీ భక్త కనకదాస సర్కిల్‌గా నామకరణం**
**- వేలాది మంది మహిళలు, స్థానికులతో మంత్రి ర్యాలీ**
**- ప్రాంతీయ నేతలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు ఉత్సవంలో పాల్గొన్నారు**
**- సామాజిక, సాంస్కృతిక మహోత్సవంగా స్వీకరించిన ప్రజలు**



**కళ్యాణదుర్గం, నవంబర్ 8(ఎల్లో సింగం):** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక తత్వవేత్త, స్వరకర్త, కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస 538వ జయంతి ఉత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణ, హిందూపురం రోడ్డు, బైపాస్ సర్కిల్ లో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో ఏర్పాటుచేసిన 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. బైపాస్ సర్కిల్ కు శ్రీ భక్త కనకదాస సర్కిల్ గా నామకరణం చేశారు. అంతకుముందు బైపాస్ సర్కిల్ కు వేలాది మంది మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి మంత్రి నారా లోకేష్ ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్త కనకదాస వేడుకల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.













# మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు

- ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ హామీ ఇవ్వడంపై హర్షం
- భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- కురుబ కులస్తులకు వరాలు జల్లు కురిపించారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురం ఎల్లో సింగం

ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కోసం కృషి చేసిన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కళ్యాణదుర్గం లో జరిగిన భక్త కనకదాసు జయంతి ఉత్సవంలో ఆయన మంత్రి నారా లోకేష్ తో పాటు సహచర ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, టిడిపి నాయకులతో కలసి పాల్గొన్నారు. భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాసు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. గొప్ప తత్వవేత్త, సంఘసంస్కర్త అయిన కనకదాసు జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించేలా మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీల పక్షాన ఉంటుందన్నారు. కురుబలు ఆర్థికంగా సామాజికంగా ప్రాధాన్యత కల్పించారన్నారు. ముఖ్యంగా నారా లోకేష్ పాదయాత్రలో భక్త కనకదాసు జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగ నిర్వహిస్తామని ఆరోజే హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం భక్త కనకదాసు రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గుడికట్ల పూజారులకు గౌరవవేతనం ఇస్తామని చెప్పడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. అలాగే వారికి మరిన్ని హామీలు ఇచ్చారన్నారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ తీవ్రమైన సమస్యగా మారిన సమయంలో మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. ఇప్పుడు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ తో పాటు ఆ సంస్థకు మరింత ప్రోత్సాహం ఇస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం సేవ చేసేవారికి, పేదల పక్షాన నిలబడుతుందని చెప్పడానికి ఈ సంఘటన ఒక ఉదాహరణ అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## జాతీయ స్థాయి క్రికెట్, వాలీబాల్ పోటీలకు రాజాం విద్యార్థులు

రాజాం ఎల్లో సింగం

స్థానిక జిసిఎస్ఆర్ డిగ్రీ కాలేజీ విద్యార్థి టి. జగదీష్ క్రికెట్లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్ -19 విభాగంలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఆల్రౌండర్ ప్రతిభచూపి, 84 పరుగులు సాధించి, 18 వికెట్లు తీసాడు. దీంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయ స్థాయి పోటీలు హర్యాన రాష్ట్రంలో డిసెంబర్ 3 న జరుగనున్నాయి.ఇదే విధంగా వాలీబాల్ పోటీల్లో కళాశాల విద్యార్థి ఎం. చరణ్ కూడా జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీకాకుళం జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించేందుకు ఆతను మంచి ప్రతిభ కనబరిచాడు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ డా. ఎం.



పురుషోత్తంరావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సిహెచ్ రవీంద్ర కుమార్, పీడీ డా. చీకటి కేశవ నారాయణరావు అభినందించారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు రాజాం హైస్కూల్ విద్యార్థుల

### ‘అగ్రికల్చరల్ మెషీన్ ‘ఎంపిక

రాజాం ఎల్లో సింగం

అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో జరిగిన సైన్స్. ప్రదర్శనలో రాజాం ప్రభుత్వ హైస్కూల్ వొకేషనల్ విభాగం లో విద్యార్థులు రూపొందించిన ‘మల్టీ ఫంక్షనల్ ఫార్మింగ్ మెషీన్’ ఉత్తమ ప్రదర్శనగా గుర్తింపు పొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.. బాలల దినోత్సవం సందర్భంగా విజయవాడ లో ఈ నెల 14 న రాష్ట్రస్థాయి పోటీలు జరుగనున్నవి. ప్రభుత్వ హైస్కూల్ వొకేషనల్ బోధకురాలు - స్వాతి ఆధ్వర్యంలో బయొలాజికల్ ఉ పాధ్యాయురాలు వేదవతి సూచనలు, సలహాలు ప్రోత్సాహంతో పదవ తరగతి విద్యార్థులు పవన్ శ్రీసాయి సాత్విక్ ‘మల్టీ ఫంక్షనల్ ఫార్మింగ్ మెషీన్’ నమూనా రూపొందించారు.మెషీన్ ప్రత్యేకతలు భూమి దున్నడం భూమి లిమిట్ చేయడం విత్తనాలు జల్లడం నీటి సౌకర్యం కల్పన

- హార్వెస్టింగ్ (కోత) ఇవన్నీ, ఒకే మెషీన్ లో ఉంటాయి. మరో కీలకమైన ప్రత్యేకత

సోలార్, విండ్ ఎనర్జీతో మెషీన్ పనిచేయడంరిమోట్ తో ఆపరేట్ చేసే విధానం ప్రస్తుతం ఉన్న మెషీన్ లో ఇవన్నీ లేవు. కొన్ని సౌకర్యాలు మాత్రమే ఉన్నాయి. దీంతో వేరే మెషీన్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. దీనిని ఆలోచన , చేసి, ఉపాధ్యాయులు వారి మేధస్సుకు పదునుపెట్టి. ,



విద్యార్థులచే ‘ఈ మెషీన్’ నమూనా ను తయారు చేసి, ప్రదర్శించడంతో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైంది. దీంతో హైస్కూల్ హెచ్ఎం.. ఉపాధ్యాయులు, వీడీలు శ్రీనివాసరావు.. శ్రీనివాసరావు, విద్యాకమిటీ చైర్మన్ రాజు, సభ్యులు ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రదర్శనగా ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉ పాధ్యాయులు మాట్లాడుతూ. రాష్ట్రస్థాయి ప్రదర్శనకు విద్యార్థులు పూర్తిస్థాయిలో ప్రిపేర్ అవుతున్నారని, తప్పక ఉన్నతస్థానం సంపాదిస్తామనే ఆ?

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన

### అన్నమయ్య జిల్లా ఎస్పీ..




చిట్వేల్, ఎల్లో సింగం ప్రతినిధి

అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ శనివారం తిరుపతిలో మర్యాద పూర్వకంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ కలిశారు.ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కల్యాణ్ తమ రెండు రోజుల తిరుపతి మరియు చిత్తూరు జిల్లాల పర్యటనలో భాగంగా శనివారం తిరుపతికి విచ్చేశారు. ఈ పర్యటన సందర్భంగా, అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఉప ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా కలిసి, జిల్లా తరఫున వారికి స్వాగతం పలికారు.అన్నమయ్య జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, పోలీసు సేవలు తదితర అంశాలపై ఎస్పీ గారు ఉప ముఖ్యమంత్రి కి క్లుప్తంగా వివరించారు.ఉప ముఖ్యమంత్రి కూడా జిల్లాలో మెరుగైన శాంతిభద్రతల నిర్వహణకు, ప్రజల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు.



నేడు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని ఆహ్వానించిన పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి

# విజయవాడ, నగరంలో ఘనంగా శ్రీ బాలాజీ మెస్ ప్రారంభం

విజయవాడ, ఎల్లో సింగం

అహా ఏమి రుచి%ొ%.సంప్రదాయ వంటకాలకు శ్రీ బాలాజీ మెస్‌లో ఏమి రుచి%ొ%నగరంలో ఘనంగా శ్రీ బాలాజీ మెస్ ప్రారంభమైంది. కస్టమర్లు కోరుకునే విధంగా రుచికరమైన మేలురకమైన వెజ్%-%నాన్‌వెజ్ వంటకాలను నగరవాసులకు అందిస్తున్నారని ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ అన్నారు. శనివారం మొగల్రాజపురం, జమ్మిసెంటర్‌లో శ్రీ బాలాజీ మెస్‌ను ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరవాసులకు సరికొత్త రుచులుతో శ్రీ బాలాజీ మెస్‌ను ప్రారంభించారని తెలిపారు. ఈ మెస్ దినాభివృద్ధి చెందుతూ నగరంలో మరిన్ని బ్రాంచిలు ప్రారంభించాలని ఆకాక్షించారు. ఇక్కడ భోజన అనుభూతిని మరింత ఆనందదాయకంగా మార్చుతాయన్నారు. 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ స్థానికంగా నిర్వాహకులు అందరికీ సుపరిచితులని ఈ రంగంలో ఎంతో అనుభవం వుందని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ బాలాజీ మెస్ అధినేత పల్లపోతు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరవాసులకు సరిక్రొత్త రుచులుతో అనేక రకాల వెజ్-నాన్‌వెజ్‌వంటకాలను అందిస్తున్నామన్నారు. తమకు నగరంలో ఇది మొదటి బ్రాంచి అని తెలిపారు. ఈ రంగంలో తనకు సుమారు 15 సంవత్సరాల అనుభవం వుందన్నారు. అతి తక్కువ ధరలతో నగరవాసులకు పసందైన అనేక రకాల వెజ్%-%నాన్‌వెజ్ వంటకాలను అందజేస్తున్నామని తెలియజేశారు. ఒక్కసారి శ్రీ బాలాజీ మెస్‌కు విచ్చేసి రుచి చూసి తమను ఆశీర్వదించి వ్యాపారాభివృద్ధిలో



భాగస్తులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, సిబ్బంది, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ జిల్లా సమగ్రాభివృద్ధికి సమన్వయ కృషి

- ◆ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ముందుచూపు కారణంగా చాలా జాగ్రత్తలు తీసుకున్నాం
- ◆తుపానులో అధికార యంత్రాంగం చక్కగా పనిచేసింది
- ◆తుఫాను విపత్తును ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొంది
- ◆అధికార యంత్రాగాన్ని అభినందించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోనసీమ (ఎల్లో సింగం)

డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ , నవంబర్ 8: డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సమగ్రాభివృద్ధికి సమన్వయ కృషి చేయడం జరుగుతుందని,గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇటీవల సంభవించిన మొ%శీ%థా తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాలు, వ్యవసాయ , ఉద్యాన పౌరసరఫరాల మార్కెటింగ్, విద్యుత్ , వివిధ రెవెన్యూ సమస్యలు వైద్యవసతుల కల్పన పశు సంవర్ధన పాడి పరిశ్రమల పనితీరుపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతిని ధులు అధికారులు సమ న్వయంతో సమర్థవంత మైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలన్నారు . మొ%శీ%థా తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దగ్గర నుండి క్షేత్రస్థాయి జిల్లా యంత్రాంగం ప్రజాప్ర తినిధులు భాగస్వామ్యంతో చేపట్టిన ముందస్తు హెచ్చ రికలు తీసుకున్న చర్యలు సఫలీకృతం కావడంతో నష్టాలను నివారించ గలిగామన్నారు. అయిన ప్పటికీ దురదృష్టవశాత్తు ఒక మహిళ చెట్టు పడి చనిపోవడం దురదృష్టకర మన్నారు .తుఫాను ప్రభావిత మండలాలలో వంట గృహ ఆస్తి నష్టాలు అంచనా రూప కల్పన ప్రక్రియ ఈనెల 7 తో ముగిసిందన్నారు రైతుల సకాలంలో నష్ట పరిహారం ఇన్పుట్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు వ్యవసాయ ఉద్యాన అధికారులు ప్రజా ప్రతినిధులు వివిధ పంటల పరిస్థితిపై వివరాలు అందించారు. బాధిత కుటుంబాలకు అందిన పునరావాస తాత్కాలిక సహాయక ఉపశ మన చర్యలను అడిగి తెలు సుకున్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చాలని ఆదేశించారు ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రతీ నిరుపేదకు చేరాలని, లబ్ధి దారుల ఎంపిక ప్రక్రియలో అధికారులు పారదర్శకత పాటించాలన్నారు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్య మన్నారు ప్రజలకు మంచి పాలనను అందించాలన్న దృక్పథంతో అధికారులు పనిచేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాటి ప్రస్తుత స్థితిపై సంబంధిత అధికారులు కమిటీ సభ్యు లకు వివరించారు. వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తీసుకున్న చర్యలు తదితర అంశాలను మంత్రివర్యులకు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వివరించారు. జిల్లాలో సమస్యగా ఉన్న డెల్టా ఆధునికరణ డ్రైనేజీలలో పూడుకు తేట పనుల కొరకు 12 కోట్లు సర్వేకి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదన లు క్రోడీకరించి డెల్టా డ్రైనేజీ పూడికతీత ఆధునీకరణ వ్యవస్థకు అవసరమైతే బ్యాంకు రుణం ద్వారా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.. తుఫాన్ ప్రభావంతో పునరావాస్ కేంద్రాలకు వచ్చిన ముంపు బాధితు లకు పునరావాస ఉపశమన కార్యక్రమాల్లో భాగంగా 25 కేజీలు బియ్యం ఐదు రకాలు బాధితు లకు పునరావాస ఉపశమన కార్యక్రమాల్లో భాగంగా 25 కేజీలు బియ్యం ఐదు రకాలు నిత్యవసరాలు తో పాటుగా 3వేల రూపా యల తాత్కాలిక ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. తుఫాన్ హెచ్చరికలు మూలంగా చేపల వేట కోల్పోయిన మత్స్యకార, చేనేత రంగ కార్మిక కుటుంబాలకు 50 కేజీలు బియ్యం ఐదు రకాలు ఇచ్చే అవసరాలు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. పంట నష్టపరిహారాలను హెక్టా రుకు 17 వేల నుండి 25 వేలకు పెంచి అందిస్తున్నట్లు తెలిపారు అరటి నష్టపరి హారంగా హెక్టారుకు 35000 ఇస్తున్న ట్లు వెల్లడించారు. జిల్లాలో 99.5 శాతం ఈ క్రాప్ నమోదు కావడం జరిగిందన్నారు ఈ నెల 11 వరకు మిగిలిన శాతాన్ని పూర్తిచేసి నూటికి నూరు శాతం నమోదు చేయడం జరుగుతుందన్నారు. రీ సర్వే మూలంగా ఉత్పన్న మవుతున్న రెవెన్యూ సమస్యలు శాశ్వత పరిష్కారం చూపే దిశగా మండలానికి మూడు రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి సమగ్రంగా సర్వే చేపడుతూ భవిష్యత్తులో రెవెన్యూ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూములలో నివాసాలు ఏర్పరచుకున్న వారికి భూముల క్రమబద్ధీకరణ కింద శాశ్వత హక్కుల పట్టాలు జారీ చేస్తున్నామన్నారు. పలువు రు ప్రజాప్రతినిధులు కోన సీమ జిల్లా వ్యవసాయ ఆధారిత పల్లపు ప్రాంత మని అత్యంత ప్రధానంగా ముంపు బెడదను నివారించాలని ముక్తకంఠంతో మంత్రివర్యులను కోరారు. అమలాపురం మండపేట ప్రాంతాలలోని అసంపూర్తి గా ఉన్న టిడ్కో గృహ నిర్మాణా లను పూర్తిచేసి మార్చి నెలలో సామూహికంగా లబ్ధిదారులతో గృ హప్రవే శాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణాల కొరకు కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిగణనలో తీసుకుని నివేశన స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేయడా నికి చర్యలు చేపడతామన్నారు. జిల్లా వ్యాప్తంగా 18 శాఖలకు సంబంధించి నష్ట అంచనాలను రూపొందించి సమర్పించడం జరిగింద న్నారు. కొబ్బరి చెట్టుకు నష్టపరిహారంగా 1500 చెల్లించడం జరుగుతుంద న్నారు. బీమా ప్రీమియం ఉన్న రైతులకు బీమా పరి హారాలు కూడా అంది%శీ%చడం జరుగుతుందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నిర్దేశించిన టార్గెట్ 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు గా ఉందన్నారు. తుఫాన్ కు ముందు జిల్లా వ్యాప్తంగా వరి పంట దిగుబడి 4 లక్షల 30 వేల మెట్రిక్ టన్నులు కాగా తుఫాన్ అనంతరం పంటలు తినడంతో దిగుబడి 3, 57,000 వేలుగా ఉందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇచ్చిన టార్గెట్ దాదాపుగా సరిపోతుందన్నారు. రంగు మారిన ధాన్యాన్ని కూడా రైతులు వద్ద ఇబ్బందులు పెట్టకుండా సేకరించాలని మంత్రివర్యులు సూచించారు. ధాన్యం భద్రపరుచుకునే నిమిత్తం అవసరమైన మేరకు సరఫరా కాబడిన తార్పాలిన్లు సమకూర్చా లన్నారు. ప్రభుత్వాలు మంజూరు చేసే పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు సమాచారాన్ని జిల్లా స్థాయి అధికారులు స్థానిక ప్రజాప్ర తినిధులకు తెలియజేసి వారి భాగస్వామ్యంతో ఆయా నిర్మాణాల ద్వారా వస తుల కల్పనకు నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవడానికి కృషి చేస్తూ ఆయా వసతులు సంక్షేమ ఫలాల లబ్ధిని చిట్టచివరి లబ్ధిదారుని వరకు అందించాలన్నారు. పలువురు ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాల పట్ల అధికారులు తక్షణమే స్పందించి ఆయా గ్యాప్ ల ను పూరించేందుకు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం గ్రామ సచివా లయాన్ని విజన్ యూనిట్ గా నియోజ కవర్గం విజన్ డాక్యుమెంట్ కార్యాలయం గా ప్రకటించిందని వాటి ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలన్నారు. నిరుపయోగంగా ఉన్న హెల్త్ సెంటర్లలో తాత్కాలికంగా సిబ్బందిని నియమిం చి ఆరోగ్య సేవలు పునరుద్ధరించాలన్నారు. నరేగా అనుసంధానంతో సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ ప్రకారం పనులు చేపడుతూ 100 పని దినా లు కల్పించాలని ఆదేశిం చారు. ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందేలా జల వనరుల శాఖ ప్రతిపా దనలను రూపొందించి ఆ మేరకు నిధులు కోరుతూ రైతాంగానికి సాగునీరు సకాలంలో అందించాలన్నా రు. కార్మిక శాఖ మాత్యులు సుభాష్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధి కారుల సమన్వయంతో తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనగలిగామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, డిఆర్ఓకే మాధవి, శాసన మండల సభ్యులు పేరా బత్తుల రాజశేఖర%శీ%, తోట త్రిమూర్తులు, బొమ్మి ఇజ్రాయిల్, కె సూర్యనారాయణ రావు, శాసనసభ్యులు ఏ ఆనందరావు, బండారు సత్యానందరావు, వేగుళ్ళ జోగేశ్వరరావు, దేవవర ప్రసాద్, గిడ్డి సత్యనారాయణ, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### హౌసింగ్ అధికారులను ఆదేశించిన హౌసింగ్ పీడీ చిరంజీవి

హొళగుంద ఎల్లో సింగం న్యూస్

ఎన్టీఆర్ పక్కా గృహాలను వెంటనే నిర్మించి లబ్ధిదారులకు అందజేయాలని హౌసింగ్ పీడీ చిరంజీవి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన హొళగుంద మండల కేంద్రానికి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించిన స్థలాలలో ఇంటి నిర్మాణాలు అరకొరగా జరిగాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదని ఆయన అన్నారు. ఫేస్ 3 లో భాగంగా మంజూరైన ఇంటి స్థలాలను లబ్ధిదారులైన లేదా సంబంధిత థర్డ్ పార్టీ వారు వెంటనే పూర్తి చేయాలని, దీనిపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. అలాగే గతంలో ఎన్ఆర్ఈజీఎస్ నందు లేదా ఇతరత్రా విడుదల కానీ



నిధులను సైతం ఏవైనా ఉంటే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి లబ్ధిదారులు తీసుకొని రావాలన్నారు. నవంబర్ 30 తేదీ లోపు కొత్తగా తమ సొంత స్థలాలలో ఇంటి నిర్మాణం చేపట్టాలనుకున్నవారు ఇంజనీరింగ్ అసిస్టెంట్ చేత సర్వే చేయించి ఆన్లైన్ నందు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ విజయ్ కుమార్, హౌసింగ్ ఏఈ గోపీనాథ్ వర్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

సీతంపేట నవంబర్ 8(ఎల్లో సింగం)

సీతంపేట మండలం లోని హడ్డుబంగి సమీపాన ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొనడంతో ఒకరికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే కొత్తూరు నుంచి చింతాడకు చెందిన రామారావు ద్విచక్రవాహనంపై వస్తుండగా అదే సమయంలో సీతంపేట నుంచి ఆటో కొత్తూరు వైపు వెళ్తుండగాఆటో ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో రామారావుకు గాయాలయ్యాయి. వెంటనే సీతంపేటఏరియా ఆసుపత్రికి తరలించారు. సీతంపేట ఎస్సై వై అమ్మనరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా 538వ శ్రీ భక్త కనకదాసు జయంతి



హొళగుందఎల్లో సింగం న్యూస్

హొళగుంద మండల కేంద్రంతోపాటు మండలంలోని తదితర గ్రామాల్లో ఘనంగా శ్రీ భక్త కనకదాసు 538 జయంతిని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా శనివారం హొళగుందలోని కురువ సంఘం కార్యాలయంలో శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు 538వ జయంతిని ఘనంగా ఆచరించిన హొళగుంద కురువ సంఘం నాయకులు.. సంగొల్లి రాయన్న సేన అభిమానులు కనకశ్రీ యూత్ మిత్రులు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్తగా, స్వర కర్తగా, తన కిర్తలను, రచనాలతో, సమాజంలో అసమానతులు, కుల వ్యవస్థ పై ప్రజల్లో చైతన్య పరిచిన వ్యక్తి శ్రీ భక్త కనకదాసు వారు అని, తన శ్రేష్టమైన భక్తితో ఉడిపి శ్రీకృష్ణ పరమాత్ముడు సైతం తన వైపు తిప్పుకున్న మహనీయుడు అని అన్నారు.కర్ణాటక రాష్ట్రంలో హవేరీ జిల్లా, బాద గ్రామంలో బీరప్ప (బీర్ గౌడ),బాచమ్మ దంపతులకు కనకదాసు 1509 సం.లో జన్మించాడు. కనకదాసు అసలు పేరు తిమ్మప్ప నాయకుడు. ఇతను బాగా చదువుకొని సమాజాన్ని అన్ని కోణాలలో సూక్ష్మ పరిశీలన చేశాడు. చిన్న వయస్సులోనే ఇతను నరసింహ స్తోత్రం, రామధ్యాయ మంత్రం, మోహన తరింగిణి అనే కవిత్వాలను రచించాడు. కనకదాసు సామాన్యులకు అర్థమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు చేస్తూ, కీర్తనలు రాస్తూ, వేదాంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడయ్యాడు.అతని కీర్తనల్లో ఒకదాని ప్రకారం కనకదాసు ఒక యుద్ధంలో తీవ్రంగా గాయపడ్డాడు. అద్భుతమైన రీతిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నట్లుగా వ్యాఖ్యానించాడు. తరువాత తన సైనిక వృత్తిని విడిచిపెట్టి, తత్వజ్ఞానాన్ని పామరులకు అర్థమయ్యేలా సంగీత సాహిత్యాలతో కూర్చి అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేశారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాదాసి మాదారి కురువ సంఘం నాయకులు, సంగోల్లి రాయన్నా సేన అభిమానులు, కనక శ్రీ యూత్ మిత్రులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు

# కార్తీక మాస వైభవం.. ఉప్పొంగిన భక్తిభావం

◆మూడో రోజు కార్తీక మాస లక్ష దీపోత్సవానికి తరలివచ్చిన భక్తులు

◆దివ్యమైన దీపాల వెలుగుల్లో మెరిసిన మైదానం

◆కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యేలు ఇంటూరి, కాకర్ల తదితరులు





నెల్లూరు (ఎల్లో సింగం )

నగరంలోని విఆర్‌సీ మైదానం భక్తి భావంతో ఉప్పొంగింది. ఆధ్యాత్మిక శోభతో పులకించింది. మూడో రోజు సాయంత్రం అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం సాగింది. ప్రధాన వేదికపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ నృత్యాలతో సభా ప్రాంగణంలో ఆధ్యాత్మికతను పెంపొందించారు. ముందుగా వి.ఆర్. సి మైదానానికి చేరుకున్న శ్రీ సౌభాగ్య భువనేశ్వరీ పీఠం పీఠాధిపతులు రామానంద భారతీ స్వామివారు వారికి.. పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారికి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కి, వేమిరెడ్డి కోటారెడ్డి కి కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. కార్తీక మాస లక్ష దీపోత్సవానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభంపాటి విజయరామిరెడ్డి తదితరులు పాల్గొని ఈ సందర్భంగా ఆకాశ దీపాన్ని వెలిగించారు. నాగేశ్వరస్వామికి, పండరీనాథ్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వేమిరెడ్డి దంపతులకు శివాసిస్సులు మెండుగా ఉండాలి

●మంత్రి పొంగూరు నారాయణ

●పదేళ్లుగా దిగ్విజయంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం

● ప్రజలకు అంతా మంచే జరగాలి





నెల్లూరు (ఎల్లో సింగం )

కార్తీకమాసం సందర్భంగా ఇంత గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులకు ఆ పరమశివుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ప్రజలకు కార్తీకమాస ఫలితాలను అందించేందుకు కార్తీకమాస లక్ష దీపోత్సవం నిర్వహించడంపై .కార్తీకమాస లక్ష దీపోత్సవం నిర్వహించడంపై ఆయన హర్షం వ్యక్తం చేసారు. లక్ష దీపోత్సవ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు ఆయన పాల్గొని పండరీనాథ్ , నాగేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన వేదికపై ఏర్పాటు చేసిన స్పటిక లింగానికి అభిషేకాలు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లుగా ప్రజా క్షేమం కోసం ఇంతటి మహాకార్యాన్ని నిర్వహిస్తున్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులకు శివ పార్వతుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేస్తుండడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇంత వైభవోపేతంగా జరిగే కార్యక్రమం మరొకటి లేదని ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వేమిరెడ్డి దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు.

## నయనానందకరం.. శివ పార్వతుల కల్యాణం

- ఆద్యంతం అపురూపంగా జరిగిన శివపార్వతుల కల్యాణం
- ఓం నమః శివాయ అంటూ మార్మోగిన మైదానం
- భక్తకోటితో కిటకిటలాడిన కార్తిక మాస లక్ష దీపోత్సవం
- చివరిరోజు జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన భక్తజనం





నెల్లూరు (ఎల్లో సింగం )

ఓం.. నమః శివాయ అన్న నామ స్మరణతో కార్తిక మాస లక్ష దీపోత్సవ ప్రాంగణం మార్మోగింది. భక్తకోటి తరలిరావడంతో విఆర్‌సీ మైదానం తరించిపోయింది. కార్తీక దీప వెలుగుల మధ్య శోభాయమానంగా జరిగిన శివ పార్వతుల శాంతి కల్యాణం.. నయనానందకరం.. అద్వితీయ ఆధ్యాత్మికతను అందించింది. కార్తిక మాస లక్ష దీపోత్సవంలో భాగంగా చివరి రోజు సాయంత్రం శివపార్వతుల కల్యాణం వేద పార్వతుల కల్యాణం నిర్వహించగా.. వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగింది. సాక్షాత్తు శివపార్వతులే కైలాసం నుంచి దిగివచ్చినట్లుగా కార్తీక మాస దీపోత్సవ ప్రాంగణం మహోజ్వలంగా మారింది. భారీ ఎత్తున విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్తీక దీపోత్సవంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

## కార్యకర్తలు యాక్టివ్‌గా ఉంటే టీడీపీకి తిరుగే ఉండదు మంత్రి నారాయణ

-టీడీపీలో కార్యకర్తలకు సముచిత స్థానం

-మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలకు దిశ నిర్దేశం

-కార్యకర్తలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలన్న మంత్రి





నెల్లూరు (ఎల్లో సింగం )

తెలుగుదేశం దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం యాక్టివ్ గా ఉంటే టిడిపికి తిరిగేలేదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీ డాక్టర్ పొంగూరు నారాయణ గారు తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి కార్యకర్తలు, నాయకులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.. ప్రజలకు నిరంతరము అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని మంత్రి సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్‌తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి శిక్షణకు 11 మంది ఎంపిక

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో శనివారం ఉదయం 10 గంటలకు ఎస్-20 గదిలో ఒరియెంటేషన్ మరియు ఎంపిక పరీక్ష నిర్వహించారు. డ్రాయింగ్ టెస్ట్ మరియు ఆప్టిట్యూడ్ టెస్ట్ ఆధారంగా మూడు నెలల రెసిడెన్షియల్ మల్టీపర్పస్ అసిస్టెంట్ %-% ఫర్నిచర్ ప్రొడక్షన్ అండ్ ఇన్‌స్టాలేషన్ కోర్సుకు అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేశ్ వీ. పాటిల్ యువత ఈ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని నైపుణ్యంతో ముందుకు సాగాలని సూచించారు. రాజమండ్రిలో సోమవారం ప్రారంభమయ్యే ఈ శిక్షణ కోసం మొత్తం 11 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. శిక్షణ పొందనున్న వారికి కల్పించే సదుపాయాలు: ప్రతి అభ్యర్థికి ?5,000 రిజిస్ట్రేషన్ ఫీజు ను జిల్లా యంత్రాంగం భరిస్తుంది. వసతి మరియు భోజనం పూర్తిగా ఉచితంగా కల్పించబడుతుంది. శిక్షణ పూర్తయ్యిన తర్వాత ?15,000/- నెల వేతనంతో 6 నెలల అప్రెంటిస్‌షిప్ అవకాశం ఉంటుంది, అనంతరం 100% ప్లేస్‌మెంట్ అవకాశాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఎన్‌ఎస్టిఐ%-%ఎఫ్ఎస్సి ఆధ్వర్యంలో జరిగిన మొదటి విడతలో 8 మంది శిక్షణ పూర్తి చేసి ప్రస్తుతం అప్రెంటిస్‌షిప్‌లో ఉన్నారు. రెండవ విడతలో 19 మంది అభ్యర్థులు ఇప్పటికే ఎంపికయ్యారు. జిల్లా యువత ఈ శిక్షణ అవకాశాన్ని ఉత్సాహంగా వినియోగించుకుంటున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య ఏపీఎం, సైదేశ్, ఈడియం, దిలీప్, నందు, ర్యాంపు కోఆర్డినేటర్స్, జేఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



చీరాల శాసనసభ్యులు MLA శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారి ఆదేశాల మేరకు 29వ వార్డు టీడీపీ నాయకులు వల్లేపు వేణు బాబు గారి ఆధ్వర్యంలో చీరాల మున్సిపాలిటీ 29వ వార్డులోనీ మొంతా తుఫాను వలన నష్టపోయినటువంటి చేనేత కార్మికులకు 50kg ల బియ్యం మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వల్లేపు వేణు బాబు గారితో పాటు 29వ వార్డు అధ్యక్షులు తుమ్మ శ్రీనివాసరావు గారు %ంఎ% జాన్ రాజ్ గారు గడ్డం హరికృష్ణ గడ్డం వీరయ్య విశ్వా%శీ% రామారావు తుమ్మ వెంకటేష్ తుమ్మ బుజ్జి ఎడ్లప్రోలు సురేష్ బుధాటి పూర్ణ చంద్రరావు మరియు వార్డు నాయకులు సచివాలయం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# రేపు జరగబోయే ఐఎన్టీయూసీ కోర్ కమిటీ సమావేశ సమస్యలపై చర్చ

## రుద్రంపూర్ లో సమావేశమైన ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా నాయకులు!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



శనివారం రోజున రుద్రంపూర్ నందు ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రేపు జరగబోయే ఐఎన్టియుసి కోర్ కమిటీ సమావేశంలో చర్చించాల్సిన సమస్యలపై కొత్తగూడెం ఐఎన్టియుసి ఏరియా నాయకులతో అలాగే కొత్తగూడెం ఏరియాలో ఉన్న సమస్యలపై చర్చించడం జరిగింది, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, కేక్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుట్టిక రాజేశ్వరరావు, ట్రెజరర్ భీముడు,బ్రాంచ్ సెక్రటరీలు మెంగాని అశోక్, పోశం శ్రీనివాస్, విప్లవ రెడ్డి, గుడివాడ సీతారామరాజు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, గోపు కుమారస్వామి, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, కే నట్రాజ్, మల్లికార్జున్ రావు, ఆర్గానిక్ సెక్రెటరీ బొజ్జ వెంకటస్వామి, భాను కమల్, నాయకులు ఎస్డి యాకుబుద్దీన్, నాగుల శంకర్,కొలుగురి వెంకటస్వామి, కట్ట నరసింహారావు, వినయ్, లెనిన్ బాబు, కీర్తి కుమార్, శ్రీనివాస్, శ్యామ్, నాగేశ్వరరావు,నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు



చీరాల శాసనసభ్యులు MLA శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారి ఆదేశాల మేరకు 29వ వార్డు టీడీపీ నాయకులు వల్లేపు వేణు బాబు గారి ఆధ్వర్యంలో చీరాల మున్సిపాలిటీ 29వ వార్డులోనీ సీఎం రిలీఫ్ ఫండ్ నుండి బత్తుల వెంకటేశ్వర్లు గారికి రూ 79,358/ది%జవీ=ఖీ% చెక్కును మన %మీరూ% లిచీరాల ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు అందచేయడం జరిగినది ఈరోజు 29వ వార్డు టీడీపీ నాయకులు వల్లేపు వేణు బాబు గారి ఆధ్వర్యంలో బత్తుల వెంకటేశ్వర్లు గారికి సీఎం సహాయనిధి వచ్చిన సందర్భంగా వేణు బాబు గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నిరుపేదలకు ఇలాంటి ఎన్నో మంచి పనులు జరిగాయని సీఎం చంద్రబాబు నాయుడు గారికి మరియు ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని ఆనంద వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వల్లేపు వేణు బాబు గారితో పాటు 29వ వార్డు అధ్యక్షులు తుమ్మ శ్రీనివాసరావు గారు,%ంఎ% జాన్ రాజ్,తెలు సత్తిబాబు,గారు బత్తుల కొండలరావు, కుంచాల చిన్న వెంకయ్య గారు, చల్ల నాగరాజు, తుమ్మ బుజ్జి, జొన్నదుల శ్రీను, పల్లా శ్రీను,బుధాటి శ్రీనివాసరావు,గడ్డం వీరయ్య, గుంజి బాలయ్య, మద్దిన యేసుబాబు, ఎడ్లప్రోలు సురేష్, సింహాద్రి హనుమంతురావు,పల్లా గోపాల్,%ంఎ% ఈసుబ్,మరియు వార్డు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# కొత్తగూడెం.ఎఐటియుసి ఆధ్వర్యం లో జిఎం కార్యాలయం ఎదుట భారీఎత్తున ధర్నా

## కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సైతం వెనుకాడబోమని స్పష్టం చేసిన మిరియాల రంగయ్యా.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం ఏరియా లోనీ జిఎం కార్యాలయం ఎదుట భారీఎత్తున ధర్నా, ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో జిఎంకి మెమొరాండం అందచేశారు,అనంతరం ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా మాట్లాడుతూ కమిటీల పేరుతో యాజమాన్యం కాలయాపన చేయవద్దని విజ్ఞప్తి చేశారు,ముఖ్యంగా మెడికల్ బోర్డు ఆరు నెలల నుంచి నిర్వహించకపోవడం వలన కార్మికులు అనారోగ్య కారణాల వలన ఉద్యోగం చేయలేక పోవడంతో ఆర్థికంగా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు, సొంత ఇంటి పథకం,మారుపేర్ల సమస్య, పేర్క్ పై ఇన్కమ్ టాక్స్ కోలిండియా మాదిరిగా యాజమాన్యమే భరించాలని,అలాగే డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం కల్పించాలని, సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘంతో చర్చించకుండా విడుదలచేసిన 150 మస్టర్ల సర్క్యులర్ నీ వెంటనే రద్దు చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను వెంటనే నిర్వహించాలని, మెడికల్ అన్ఫిట్ అయ్యి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న కార్మికుల వారసులకు వెంటనే ఉద్యోగ నియామకపత్రాలు ఇవ్వాలని,వీకే కోల్ మైన్ లో పర్మినెంట్ ఉద్యోగాలతోనే బొగ్గు వెలికితీత తియ్యాలనీ డిమాండ్ చేశారు, ఎఐటియుసి నిత్యం కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ కార్మికుల హక్కులు సాధించడంలో ముందు ఉంటుందని అన్నారు,అదేవిధంగా సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు సైతం వెనుకాడబోమని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,సహాయ కార్యదర్శి గట్టయ్య, ఏరియా ఉపాధ్యక్షులు కత్తర్ల రాములు,ఆఫీస్ బ్యారర్స్, సందబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వరరావు,క్రిస్టోఫర్,సామల రాము, పిట్ కార్యదర్శిలు,మధుకృష్ణ, కమల్, సుధీర్,సురేందర్, సౌజన్య,సీనియర్ నాయకులు ,రాజాలపూడి సాంబమూర్తి, సురేందర్, సురేష్, మింగిన్ రవి,బండి వెంకటరమణ,కర్రు రమేష్, మెంగన్ రవి,కోటి,మురళి,గుమ్మడి,ఓం ప్రకాశ్, సాయిపవన్,భుక్య రమేష్,బండి

# 7 నూతన పరిశ్రమలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయడం



కుప్పం నవంబర్ 8(ఎల్లోసింగం)

కుప్పం ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు కుప్పం నియోజకవర్గంలో ఉన్న 7 నూతన పరిశ్రమలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయడం జరిగింది. నూతనంగా ప్రారంభించబోతున్న 7 పరిశ్రమల ద్వారా కుప్పం నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ప్రతక్షంగా 7093 మందికి మరయు 15,237 మందికి ఉద్యోగాలు కల్పించడమే %చీణూ% ప్రభుత్వ ఏకైక లక్ష్యం. ఈ కార్యక్రమం గోనుగూరు జిల్లాపరిషద్ ఉన్నత పాఠశాల జరిగింది అందులో గోనుగూరు టి డి పి ముఖ్య కార్యకర్తలు నాయకులు మహిళలు పాల్గొన్నారు..

# రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

చిట్వేల్, నవంబర్ 8: ఎల్లో సింగం ప్రతినిధి

అన్నమయ్య జిల్లా, చిట్వేల్ మండలం వెంకటరాజుపల్లె సమీపంలో శనివారం ఉదయం ఒక విషాద ఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లు సమాచారం. సంఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే, రేణిగుంట రైల్వే పోలీస్ (జీఆర్పీ) హెడ్ కానిస్టేబుల్ కోదండం సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతుడి గుర్తింపు కోసం దర్యాప్తు చేస్తున్నారు. మృతికి గల కారణాలు (ప్రమాదమా లేదా ఆత్మహత్య అనే కోణంలో) కూడా విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ

## రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంది ఏడవల్లి

భద్రాద్రి కొత్తగూడెం (ఎల్లో సింగం ప్రతినిధి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమములో నాయకులు కార్యకర్తల మధ్య ఏడవల్లి కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్క హామీ నీ నెరవేర్చడం జరుగుతుందని ప్రజలు సుభిక్షంగా ఉన్నారని రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు అష్ట ఐశ్వర్యాలతో ఆయువు ఆరోగ్యాలతో వర్ధిల్లాలని తెలిపారుఇట్టి కార్యక్రమములో ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు బాలు నాయక్,ఓబీసీ మండల ప్రెసిడెంట్ కట్ట సోమయ్య,ఓబీసీ పట్టణ అధ్యక్షులు చారి,టౌన్ SC సెల్ అధ్యక్షులు పెంకి శ్రీనివాస్,మహిళా నాయకురాలు స్వాతి రెడ్డి,నందిని, నాగేశ్వరావు,హెచ్ మధు,లాలూ నాయక్,తులసి రామ్,సంజీవ్‌రెడ్డి,ఇమ్మానియల్,ఆరుద్రసత్యనారాయణ ,చిన్నం శెట్టి రంగారావు,రవి తదితరులు పాల్గొన్నారు సింగ్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద 59వ డివిజన్ సింగ్ నగర్ నివాసి అయిన తంగిరాల కొండలరావు గారికి %ా%4 పథకంలో భాగంగా టిఫిన్ బండినిప్రభుత్వవిప్,సెంట్రల్ నియోజకవర్గశాసన సభ్యులు శ్రీబొండా ఉమామహే వాశ్వరరావు ఈరోజు అందజేయడం జరిగింది...



# ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య శిబిరం

## కలెక్టర్ చేతుల మీదుగా 'ముస్తాబు' విజేతలకు అభినందనలు

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
విద్యార్థుల పరిశుభ్రత, ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి అన్నారు.పాచిపెంట మండలంలో సురగడవలస గ్రామంలో ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల శనివారం సందర్శించారు. పాఠశాల పరిసరాలు పరిసలించారు. పాఠశాల ఆవరణలో 104 ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బందిచే ప్రత్యేక ఆరోగ్య మరియు పారిశుద్ధ్య శిబిరం నిర్వహణలో చేసిన ఏర్పాట్లు అందిజేస్తున్న సేవలపై ఆరాతిసారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమం పై పిల్లలకు అవగాహన కల్పించి, ఉపాధ్యాయుల ముస్తాబు నిర్వహణపై పూర్తి అవగాహన అవసరమన్నారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా పిల్లలకు పరిశుభ్రత పై మంచి అవాహన కలుతుందన్నారు. అలాగే గ్రామానికి చెందిన 104 మెడికల్ సిబ్బందితో మాట్లాడి స్థానిక ప్రజల ఆరోగ్య వివరాలను మరియు నమోదైన కేసుల వివరాలపై అలాగే పరిశుభ్రత మరియు ముస్తాబు కార్యక్రమంపై కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు.
ముస్తాబు కార్యక్రమంలో భాగంగా, ఆరోగ్యకరంగా, అత్యంత పరిశుభ్రంగా ఉన్న విద్యార్థులను కలెక్టర్ అభినందించి, వారిని ఉదాహరణగా నిలిపారు. అదే పాఠశాలలో యోగేష్ %ం/శీ% పెంటయ్య 6వ తరగతి చదువుచున్న విద్యార్థికి కంటి చూపు లోపం ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి వచ్చింది. దీనిపై తక్షణమే స్పందించిన కలెక్టర్, 104 మెడికల్ సిబ్బందికి ఆ విద్యార్థికి వెంటనే కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. పరీక్షలు పూర్తి కాగా నివేదికలు అనుసరించి తదుపరి చర్యలుచేపట్టడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో పాఠశాలలో ముస్తాబు విజేతలకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.



## ప్రకృతి పర్యాటకులకు కొత్త గమ్యస్థానం నీలంవలస జలపాతం

### జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
ప్రకృతి పర్యాటకులకు కొత్త గమ్యస్థానం నీలంవలస జలపాతం అని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. పాచిపెంట మండలంలో ఉన్న సుందరమైన నీలంవలస జలపాతం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోందన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో, కొండల నడుమ నెలకొని ఉన్న ఈ జలపాతం, ప్రకృతి అందాలను ఆస్వాదించే వారికి ఒక ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తుందని చెప్పారు. జిల్లా పర్యటనలో భాగంగా పాచిపెంట మండలం నీలంవలస జలపాతాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన యువతకు, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రకృతి పర్యటకులు, సాహస యాత్రికులు, ఛాయాగ్రహకులు నీలంవలస జలపాతాన్ని సందర్శించి, ఇక్కడి ప్రశాంతమైన వాతావరణాన్ని అనుభూతి చెందుతారని తెలిపారు. ఇంతటి ప్రకృతి సహజ సిద్ధమైన జలపాతానికి



పర్యాటకులు విశేషంగా వచ్చేలా అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఇక్కడికి విచ్చేసే సందర్శకులు ఈ ప్రదేశం యొక్క సహజత్వాన్ని కాపాడేలా చూడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని యువతకు సూచించారు. అనంతరం పిల్లల కొరకు రాళ్ళతో ఏర్పాటుచేసిన స్విమ్మింగ్ పూల్ ను పరిశీలించి దాన్ని శుభ్రపరిచే కార్యక్రమంలో యువత, అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

## కాపు సీతాలక్ష్మి దంపతులను పరామర్శించిన

### బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతలక్ష్మి.తండ్రి చిక్కుల సత్యనారాయణ ఇటీవల మరణించారు విషయం తెలుసుకున్న.బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ కల్లూరు లోని కాపు సీత లక్ష్మి.తండ్రి చిక్కుల సత్యనారాయణ నివాసానికి వెళ్లి చిక్కుల సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం సీతలక్ష్మీ



మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యం చెప్పి బిఆర్ఎస్ పార్టీ మరియు వనమా కుటుంబం అండగా ఉంటుంది అని అన్నారు

## గిరిజన బిడ్డ ఎక్సైజ్ సిఐ జయశ్రీ పై కుట్రపన్నారా

### వర్క్ మైండ్ గల సిఐని అందరూ కలిసి టార్గెట్ చేశారా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
కొత్తగూడెంలో గత మూడు రోజుల క్రితం ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ అఖిల ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం కొత్తగూడెం ఎక్సైంజ్ శాఖ లో కలకలం సృష్టించింది గత కొన్ని రోజులుగా విధులను ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్స్ సిబ్బంది విధులను బహిష్కరిస్తూ మాకు న్యాయం చేయాలని అంటూ మాస్టర్ పడుతూ ఏమి పని చేయకుండానే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లోనే ఉంటున్నారు. మహిళా కానిస్టేబుల్ అఖిల కి మద్దతుగా బుధవారం హైదరాబాదు నుండి యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు రాజిరెడ్డి హైదరాబాదు నుండి యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు రాజిరెడ్డి యూనియన్ నాయకులు మహిళా కానిస్టేబుల్ ను కలిసి పూర్తి వివరాలు అడిగి తెలుసుకోవడం అక్కడి నుండి వివిధ స్టేషన్లో నుండి వచ్చిన సిబ్బందితో కలిసి జిల్లా ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకొని సూపర్డెంట్ జానయ్యకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇదంతా బాగానే ఉంది కానీ మహిళా కానిస్టేబుల్ ఎక్కడ ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంది ? ఏ హాస్పటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంది పూర్తి వివరాలు మాత్రం ఎవరు కనుక్కోలేకపోయారు. వర్క్ మైండ్ గల గిరిజన బిడ్డ సీఐ జయశ్రీని అందరూ కలిసి పనిచేపిస్తుందని టార్గెట్ చేసి ఇక్కడి నుండి ఏ విధంగా అయినా సీఐను బదిలీ చేయించాలని ఎవరైనా కుట్ర పన్నారా ? జరిగిన సంఘటనలన్నీ బట్టి చూస్తుంటే నిజమే అనిపిస్తుంది. ముందుగానే పథకం ప్రకారమే ఈ డ్రామా అంతా ఆడారా అన్న అనుమానం లేకపోలేదు. నిజంగా సిఐ ఇబ్బందులు పెడితే పై అధికారుల దృష్టికి ఎందుకు తీసుకు వెళ్ళలేదు తీసుకువెళ్లాలని ఆలోచన ఎవరికీ రాలేదంటారా ? యూనియన్ నాయకులకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తెలవదంటారా? గిరిజన బిడ్డ అయినటువంటి ఎక్సైజ్ సీఐ జయశ్రీ ఏ



విధంగా పనిచేస్తుందో ఉన్నతాధికారులకు తెలువదంటారా? ఆమెకి ఇచ్చిన టార్గెట్లు పూర్తి చేయలేదంటారా? ఇవన్నీ తెలిసిన ఉన్నతాధికారులు ఒక కనిస్టేబుల్ చెప్పిన మాటలు నమ్మి ఆమెను దోషిగా నిలబెట్టాలని చూస్తున్నారా ? ఏది ఏమైనా ఉన్నత అధికారులను కూడా నచ్చకపోతే సిబ్బంది ఏదో ఒక విధంగా వారిని పంపించాలని కుట్ర పన్నుతున్నారు అనుకోవడం కొరకు ఇదో ఉదాహరణ. ఉన్నతాధికారులు విచారణ జరిపించి అసలు ఈ ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం వెనకాల ఏదైనా కుట్ర జరిగిందా అనే కోణంలో ఆలోచించి మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటే బాగుంటుంది అంటున్నా కొత్తగూడెం ప్రజలు. కిందిస్థాయి ఉద్యోగులను అధికారులు టార్గెట్ చేశారు అని మనం విని ఉంటాం కానీ అందుకు భిన్నంగా ఒక గిరిజన మహిళ ఎక్సైజ్ సీఐ ని టార్గెట్ చేసినారు అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# భద్రాద్రి టీవీవీపీ ఆసుపత్రులు భేష్

**-ఏజెన్సీ ప్రాంతమైన సేవలు అద్భుతం**

**-సి ఆర్ ఎం- జాతీయ బృందం కితాబు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం. వైద్య సేవలు, ప్రమాణాలు పరిశీలించడాని వచ్చిన సి ఆర్ ఎం కామన్ రివ్యూ మిషన్ బృంద సభ్యులు దాక్టర్ జి బి సింగ్ రాష్ట్ర స్థాయి లో నిన్న ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో జిల్లాలో తాము పరిశీలించిన ఇల్లందు, భద్రాచలం ఆసుపత్రుల సేవలపై ప్రత్యేక ప్రస్తావన తెచ్చారు .మారుమూల ప్రాంతాల్లో సైతం స్పెషలిస్ట్ వైద్య సేవలు అద్భుతంగా అందుతున్నాయని, మంచి ప్రమాణాలు సైతం పాటిస్తూ నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని కొనియాడారు .అన్ని స్థాయిలలో సిబ్బంది సైతం ఎంతో శ్రద్ధ,అంకిత భావంతో తో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రులలో అన్ని వార్డుల ను క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు చాలా మంది రోగులతో తాము మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నామని , వైద్య సేవల పై అందరూ చాలా సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ఆసుపత్రులులో వార్డులు, ఆపరేషన్ థియేటర్ ,లేబర్ రూమ్ లు చాలా బాగా నిర్వహిస్తున్నారని,సానిటేషన్ కూడా బాగుందని కితాబిచ్చారు. జిల్లాలోని డయలిసిస్ సేవలు కూడా చాలా బాగున్నాయని అన్ని సెంటర్స్ లో అన్ని బెడ్స్ నిండి ఉన్నాయన్నా సంగతి తాము గమనించామని తెలిపారు. ఇల్లందు ఆసుపత్రి లో భవన స్థలం తక్కువ ఉన్నప్పటికీ సేవలు స్థాయికి మించి చేస్తున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో సైతం రేడియాలజిస్ట్ ,మత్తు వైద్యులు ,ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సరిపడా స్థాయిలో ఉండడం ,టిఫా స్కాన్ సేవలు సైతం ఉండడం విశేషం అని తెలిపారు. భద్రాచలం ఆసుపత్రి జిల్లాకే గర్వకారణం అని, 200 పడకలతో ఐసీయూ,ఎస్ ఎన్ సి యు ,ఎన్ ఆర్ సి ,ఆపరేషన్ థియేటర్ సేవలు అద్భుతంగా ఆదర్శంగా ఉన్నాయన్నారు. తీవ్ర స్థాయిలో సిబ్బంది కొరత ఉన్న వాటిని అధిగమించి అక్కడ ఉన్న సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని కితాబిచ్చారు. సిబ్బంది కొరత తీరితే మరింత సేవలను అందించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్ని స్థాయిలో ఆసుపత్రిలో ప్రమాణాల విషయం లో నిరంతరంగా శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని సూచించారు. ఆసుపత్రులలో మౌలిక వసతులు , సీ ఎస్ ఆర్ నిధుల వినియోగం ఇతర విషయాలలో జిల్లా కలెక్టర్ మద్దతు, ప్రోత్సాహం బాగుందని వారు తెలిపారు. ఈ సమావేశం లో సి ఆర్ ఎం సభ్యులతో పాటు రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమీషనర్ సంగీత సత్యనారాయణ, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, భద్రాద్రి జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు,డీఎంహెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఐదువేల ఉద్యోగాల రూప కల్పనే లక్ష్యంగా మెగా జాబ్ మేళా

## కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం క్లబ్బులో సింగరేణి సంస్థ సౌజన్యంతో మెగా జాబ్ మేళా నిర్వహించబోతున్నామని, ఈ మెగాజాబ్ మేళా శిభిరాన్ని కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసికువాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. శనివారం అయన మాట్లాడుతూ తొలుత 65 కంపెనీలు జాబ్ మేళా శిభిరంలో పాల్గొనేందుకు ఆహ్వానించామని, మరిన్ని కంపెనీలు శిభిరంలో పాల్గొనేవిధంగా కృషి చేస్తున్నామని, ఐదు వేలకు చేరువయ్యేలా ఉద్యోగాలు కల్పించ లక్ష్యంతో శిభిరాన్ని నిర్వహించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన క్యూ ఆర్ స్కానరును సోషల్ మీడియామాధ్యమాలు, కరపత్రాలు, వాల్ పోస్టర్లు, స్టిక్కర్లు, హోర్డింగులు ద్వారా అందుబాటులోకి తెచ్చామని, నేరుగా ఈ స్కానర్ ద్వారా నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకొని 16న జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని, నేరుగా కూడా శిభిరంలో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని తెలిపారు. ఒక్కో అభ్యర్థి ఐదు సంస్థలకు సంబంధించి ఇంటర్వ్యూలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆహ్వానించామని, జిల్లా ఉన్నతాధికారులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సింగరేణి అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం కల్పించి పెద్ద సంఖ్యలో నిరోద్యోగులు శిభిరంలో పాల్గొనే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

# 42nd ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్టిక్ జూనియర్ ఏపీ స్టేట్ టెన్నికాయిట్ 2025-2026 పోటీలు ప్రారంభించిన

## చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య



చీరాల ఎల్లో సింగం (

చీరాల పట్టణంలోని NR PM హైస్కూల్ ప్రాంగణంలో ఏపీ స్టేట్ టెన్నికాయిట్ బాల బాలికల క్రీడా పోటీల కార్యక్రమానికి చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం, జట్టుగా పనిచేసే స్ఫూర్తి పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ స్టాఫ్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్

## కనకరాజు సూరికు ఘన స్వాగతం



రాజంపేట, నవంబర్ 8,(ఎల్లో సింగం ప్రతినిధి):

జనసేన పార్టీ పీ.ఏ.సీ సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అయినా కనకరాజు సూరిను రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు ఘన స్వాగతం పలికారు. రాజంపేట మండలం పులపుత్తూరు గ్రామంలో క్షత్రియ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా జరగనున్న కార్తీక వనమహోత్సవంకు ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు కనకరాజు సూరి రాజంపేటకు విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో ఆయనకు జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు,పుష్పగుచ్చాలతో సాదర స్వాగతం పలికారు. కార్యక్రమ ఏర్పాట్లు జోరుగా సాగుతుండగా,రేపటి వనమహోత్సవం క్షత్రియ సమాజం సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించనుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, క్షత్రియ సంఘ నాయకులు,ఎన్డీఏ కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బూర్జ వసతి గృహంలో సమస్యలు లేవు

## బీసీ సంక్షేమ అధికారి ఇ.అప్పన్న

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

బూర్జ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఎటువంటి సమస్యలు లేవని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి ఇ.అప్పన్న స్పష్టం చేశారు. ఈ నెల 7వ తేదిన ఒక దిన పత్రికలో ప్రచురించిన వసతి గృహాలలో సమస్యల తిష్టశీర్షికకు వివరణ ఇచ్చారు. సీతానగరం మండలంలోని బూర్జ ప్రభుత్వ బాలుర వసతి గృహంలోని 40 మంది విద్యార్థులకు గాను 4 మరుగుదొడ్లు 4 బాత్రూములు,,మూడు గదుల డార్మేట్లు ఉన్నాయన్నారు. మరుగుదొడ్లకు తలుపులు ఉన్నాయని, నీరు సరఫరా కూడా జరుగుతుందని, మెనూ పూర్తిస్థాయిలో అమలుతో పాటు విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత భవనం బాగానే ఉందని, ఎటువంటి మరమ్మతులు లేవన్నారు. వసతి గృహ రహదారి కొరకు గ్రామ పెద్దలతో మాట్లాడడం జరిగిందన్నారు. విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని ఇస్తున్నామని, నీటి పరీక్షలు కూడా ఎప్పటికప్పుడు చేపడుతున్నట్లు చెప్పారు. మురుగు నీటి కాలువ నివాసానికి దూరంగా హాస్టల్ గేటు బయట ఉందని, దానివలన విద్యార్థులు ఎటువంటి అనారోగ్యంనకు గురి కాలేదన్నారు. ఇటీవల కురిసిన వర్షాల వలన మొక్కలు త్వరగా వస్తున్నాయని, ఎప్పటికప్పుడు పిచ్చిమొక్కలను తొలగిస్తున్నట్లు ఆయన వివరించారు.

# నూతన సి సి రోడ్డు కి భూమి పూజ



కుప్పం నవంబర్ 8(ఎల్లోసింగం)

గుడిపల్లి మండలం కుప్పం-పలమనేరు నేషనల్ హైవే నుండి నలగంపల్లి వరకు రూ.35 లక్షలతో నూతన సిసి రోడ్డు నిర్మాణం భూమి పూజ ఈరోజు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో కుప్పం నియోజకవర్గం లోని గ్రామాలు, అటవీ సరిహద్దు గ్రామాలు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్లను అభివృద్ధి చేయడంతో పాటు గత రోడ్లను మరింత అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక తీసుకున్నారు. ఆయనకు కుప్పం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# ఒప్పంద కార్మికులకు రూ.50 లక్షల ప్రమాద బీమా వర్తింప జేయండి

**-ఏడు ప్రధాన బ్యాంకులకు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తి.**

**-సింగరేణిలో మొదలు పెట్టిన బీమా దేశానికి ఆదర్శంగా నిలిచిందని వెల్లడి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం హెడ్ ఆఫీస్.సింగరేణి రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణిలో ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల కోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సహకారంతో దేశంలోనే తొలిసారిగా ప్రారంభించిన ఉచిత ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు ఈ పథకాన్ని తమ సంస్థల్లో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు.ఈ పథకాన్ని మొట్టమొదటగా సింగరేణిలో ప్రారంభించడంలో సహకారం అందించిన బ్యాంకుల యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సింగరేణి భవన్లో ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… "ఉచిత ప్రమాద బీమా పథకం ద్వారా సింగరేణి ఉద్యోగులకు గరిష్టంగా రూ.1.25 కోట్ల వరకు, పొరుగు సేవల సిబ్బందికి రూ.40 లక్షల వరకు బీమా అందించడం సంతోషకరం. ఇప్పటి వరకు వివిధ ప్రమాదాల్లో మరణించిన 34 మందికి దాదాపు రూ.30 కోట్ల బీమా సొమ్మును బ్యాంకుల ద్వారా అందించాం. ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించింది" అని అన్నారు.అయితే ఒప్పంద కార్మికులకు కనీసం రూ.50 లక్షల ప్రమాద బీమా అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఉద్యోగులు ఒక వేళ సహజ మరణంతో చనిపోతే కనీసం 20 లక్షల టర్మ్ ఇన్సురెన్స్ ఇచ్చే విషయంలోనూ సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. సింగరేణిలో అమలు చేస్తున్న ఈ బీమా పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, ఇప్పటికే కోలిండియాలోనూ అమలైందని గుర్తుచేశారు. సింగరేణి సంస్థ ఒక మంచి సంక్షేమ కార్యక్రమాన్ని అమలు జరపటంలో సహకారం అందిస్తున్న బ్యాంకర్లకు తన ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్ పవర్ ప్లాంట్లను, సోలార్ ప్లాంట్లను, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ తదితర ప్రాజెక్టులను చేపడుతున్న నేపథ్యంలో రుణ సదుపాయం కోరనున్నట్లు, దీనివల్ల ఇరు సంస్థలకు వాణిజ్యపరమైన లబ్ధి చేకూరుతున్నందున, ఉద్యోగుల కోసం అందించిన ప్రమాద బీమా సదుపాయాన్ని మరింతపెంచే ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. దీనిపై బ్యాంకర్లు సానుకూలంగా స్పందించారు. సింగరేణితో దీర్ఘకాల వాణిజ్య బంధాన్ని కొనసాగించేందుకు మెరుగైన ప్యాకేజీని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, ఏజీఎం(ఫైనాన్స్) చక్రవర్తి, పీఎస్సీ, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్, హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులు సురేశ్ కుమార్, సుమంత్ రెడ్డి, సుజీత్ ఝా, రేఖారావు, రమేశ్, విక్రమ్ సింగ్, రాజేశ్ సిన్హా, ఎడ్రిక్ అజయ్డిసౌజా, శంకర్ కుమార్, రాజీవ్ కుమార్, శ్రీమతి వాణి, మాధురి, సైదులు, మణికందన్, మల్లి కార్జున్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనా దేశంలో పెట్టుబడులకు సింగరేణికి ఆహ్వానం

**-సానుకూలంగా స్పందించిన సింగరేణి యాజమాన్యం.**

**-సింగరేణి విస్తరణలో ఇదిఒక శభపరిణామం : సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్. నాయక్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం హెడ్ ఆఫీస్.సింగరేణి భవన్ : ప్రపంచంలోనే వజ్రాలు, బంగారం, బాక్సైట్, మాంగనీస్, లిథియం తదితర ఉత్పత్తులకు ప్రముఖ దేశంగా పేర్కొనే రిపబ్లిక్ ఆఫ్ ఘనా దేశం సింగరేణి సంస్థను తమ దేశంలో పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శనివారం ఘనా దేశ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం వారు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తో సమావేశమై పలు వ్యాపార అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఘనా దేశ ప్రతినిధి బృందం మాట్లాడుతూ తమ దేశం లో ఖనిజ రంగంలో పెట్టుబడులకు అవకాశం ఉందని, ఈ విషయంలో అపార అనుభవం గల సింగరేణి సంస్థకు తాము స్వాగతం పలుకుతున్నామన్నారు.తమ దేశంలో ప్రధానంగా వజ్రాలు, బంగారం, బాక్సైట్, మాంగనీస్ , లిథియం వంటి పలు ఖనిజాల తవ్వకం, ఉత్పత్తులు పెద్ద ఎత్తున జరుగుతుంటాయని విదేశాలకు కూడా ఎగుమతి చేస్తుంటామన్నారు. అయితే ఉత్పత్తి పెంచడానికి ఇందుకు అవసరమైన పెట్టుబడులను ఆహ్వానించడం కోసం వచ్చామని, మైనింగ్ లో ఎంతో అనుభవం ఉన్న సింగరేణి సంస్థ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. తమ దేశంలో బొగ్గు మైనింగ్ కూడా ఉందని, ఇందులోనూ సింగరేణి సహకారాన్ని కోరుతున్నట్లు పేర్కొన్నారు. దీనిపై సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా విదేశాల్లో ఇతర ఖనిజాలు, కీలక ఖనిజ రంగాల్లో కూడా ప్రవేశించాలని ఇప్పటికే నిర్ణయించి ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. ఘనా దేశంలో కూడా మైనింగ్ జరపటానికి గల అవకాశాలను పరిశీలిస్తామన్నారు. కీలక ఖనిజ తవ్వకాలకు అవకాశం ఉంటే అధిక ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. మరో నెల రోజుల్లో ఘనా దేశానికి చెందిన సాంకేతిక బృందం కేంద్ర ప్రభుత్వంతో సమావేశం కానుందని ఆ దేశ ప్రతినిధి బృందం పేర్కొంది. ఆ సమయంలో మరో దఫా సమావేశం కావాల్సిందిగా, అలాగే తమ దేశానికి సింగరేణి బృందాన్ని కూడా పంపించాల్సిందిగా వారు సీఎండీని కోరారు. దీనిపై సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ సానుకూలంగా స్పందిస్తూ సింగరేణి అధికారుల బృందాన్ని పంపిస్తామని పేర్కొన్నారు. మొత్తం మీద చూస్తే తొలిసారిగా ఒక ఆఫ్రికా దేశంలో అడుగుపెట్టడానికి సింగరేణి సంస్థ ముంగిటకు అవకాశం వచ్చిందని పేర్కొనవచ్చు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, ఘనా దేశ ప్రతినిధి బృందంలో బిజినెస్ కన్సల్టెంట్ అబ్దుల్ సలాం మోర్గాన్ అగ్బోటు, ఘనా దేశం తరఫున మాలి దేశ రాయబారి అహ్మద్ ఉమర్ సాండా , ఘనాదేశ అధ్యక్షులు జాన్ సోదరులు ప్రముఖ వ్యాపారవేత్త మైకేల్ మహామ , ఘనా దేశ స్టాండర్డ్స్ బోర్డ్ ఛైర్మన్ మొగ్తారి హుడు, ఘనా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్యాలయ సీనియర్ కరస్పాండెంట్ అగ్రే ఎలిషమా ఫ్రెడరిక్ , నేషనల్ సెక్యూరిటీ విభాగం అధికారి అంగా మ్వైన్ సైతాసలిపు, ప్రముఖ వ్యాపారవేత్త అగ్యెంకోర్ ఎడ్నా ఈడెం , ఘనా బిజినెస్ హెడ్ పరుల్ కక్కర్ పాల్గొన్నారు.



## మైనారిటీల సంక్షేమం కాంగ్రెస్ కె సాధ్యం-ముస్లింల ఓట్లు కాంగ్రెస్ కె.

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.**

**-జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండలో కొత్వాల ఎన్నికల ప్రచారం.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ టౌన్.ముస్లిం మైనారిటీల సంక్షేమం కాంగ్రెస్ కె సాధ్యమని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ముస్లింల ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కె పడతాయని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని బోరబండ డివిజన్లో కొత్వాలతో పాటు పాల్వంచ కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం గావించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని,జూబ్లీహిల్స్ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని అన్నారు.స్థానికుడైన నవీన్ యాదవ్ అందరికీ అందుబాటులో ఉంటారని,హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కొత్వాల ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు,కొత్తగూడెం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు,పాల్వంచ సుజాతనగర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ చింతలపూడి రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు కాపా శ్రీనివాసరావు, రిటైర్డ్ ఏడీఈ వై. వెంకటేశ్వర్లు,ఎస్.కె అబీద్,చిమటా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మున్నూరు కాపు వన భోజనాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

నేడు కొత్తగూడెం సెంట్రల్ పార్క్ లో జరిగే మున్నూరు కాపు వనభోజనాల కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించిన వనమా రాఘవేందర్ రావు. పార్కింగ్ మరియు వస్తున్నటువంటి కుల బాంధవులకు సౌకర్యాలు భోజనశాలలో ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాల వేదిక తదితర అన్నిటిని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేసిన వనమా రాఘవేంద్రరావు . ఇంత ఘనంగా ఏర్పాట్లు చేస్తున్న మున్నూరు కాపు సంక్షేమ సంఘం కొత్తగూడెం నాయకత్వానికి అభినందనలు తెలియజేసిన వనమ రాఘవేంద్రరావు



## ఎస్పిని కలిసిన దళిత నేతలు




రాజాం వంగరఎల్లో సింగం

వంగర పోలీస్ స్టేషన్ కు తొలిసారిగా శనివారం వచ్చిన జిల్లా ఎస్పి దామోదర్ ను పలువురు దళిత నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ (డివిఎంసి) సభ్యుడు. దళిత బహుజన సంఘాల జేఏసీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు మజ్జి గణపతి, దళితసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎం. గణపతిరావు, దళిత సంఘాల జేఏసీ సీనియర్ నాయకుడు డర్రు రాంబాబు, మండల నాయకులు గుండేల మన్మధరావు, టి. సింహాచలం, ఆర్. శ్రీనివాసరావు కలిసారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంఘాల జేఏసీ నేతలు ఎస్పి దామోదర్, డిఎస్పి ఎస్. రాఘవులు, సిఐ ఉపేంద్రరావు, ఎస్ఐ షేక్ శంకర్ లను దుశ్శాలువతో అ సత్కరించారు. కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలను సైబరు నేరాలు, మోసాలు పట్ల చైతన్యపర్చాలి

## - విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్

రాజాం వంగరఎల్లో సింగం

విజయనగరం జిల్లా వంగర, ఆర్.ఎ.వలస పోలీసు స్టేషన్లను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ శనివారం సందర్శించారు. జిల్లా ఎస్పీ పోలీసు స్టేషన్ల పరిసరాలను పరిశీలించి, స్టేషను ప్రాంగణాలను సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషనులో వని చేసే పోలీసు సిబ్బందితో మమేకమై, వారివివరాలను, సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకొన్నారు. అనంతరం, పోలీసు స్టేషనులో నమోదవుతున్న కేసుల తీరును అధికారులను అడిగి తెలుసుకొని, సిడి ఫైల్స్, రికార్డులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపీఎస్ మాట్లాడుతూ – పోలీసు స్టేషనుకు వచ్చే బాధితులు, వృద్ధులు, మహిళలు పట్ల అప్యాయంగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలుచేపట్టాలన్నారు. సైబరు మోసాలు, నేరాలు జరుగుతున్న తీరు గురించి ప్రజలను చైతన్యపర్చాలని, డిజిటల్ అరెస్టు,ఆధార్ దుర్వినియోగం, పార్సిల్స్ డ్రగ్స్ ఉన్నాయని, మానవ అక్రమ రవాణ చేస్తున్నట్లుగా కేసు నమోదైందని, సిబిఐలేదా సుప్రీం కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతున్నట్లుగా వచ్చే సుప్రీం కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతున్నట్లుగా వచ్చే వాట్సాప్ కాల్స్ను నమ్మకుండా ప్రజలను చైతన్యపర్చాలని,ప్రజలకు సైబరు మోసాలకు గురికాకుండా అధికారులు గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి, అవగాహన కల్పించాలన్నారు. నేరాలు జరిగిన తరువాత చర్యలు చేపట్టేకంటే నేరాలను నియంత్రించుటకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.పోలీసు స్టేషను పరిధజలో నివసించే రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు కలిగిన వ్యక్తులను ఏవిధంగా మోనటరింగు చేయాలన్నవిషయంపై అధికారులకు జిల్లాఎస్పీ పలు సూచనలు చేసారు. చెడు నడత కలిగిన వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు




గమనిస్తుండాలన్నారు. రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా చూడాలని, రహదారి భద్రత నియమాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. చిన్న వయస్సు కలిగిన వారిపై లైంగిక వేధింపులు జరగకుండా చూడాలని,స్కూల్ను మహిళా సంరక్షణ పోలీసులు సందర్శించి, వారికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి సున్నితాంశాలు పట్లఅవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే, వారు తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయలకుసమాచారం అందించే విధంగా వారిని చైతన్యపర్చాలన్నారు. మహిళా సంరక్షణ పోలీసులు పాఠశాల విద్యార్థినులకుపోక్సో చట్టాలు పట్ల అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు.ఈ తనిఖీల్లో చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, రాజాం రూరల్ సిఐహెచ్.ఉపేంద్రరావు, రాజాం సిఐ కే.అశోక్ కుమార్, ఎస్ఐలు షేక్ శంకర్, వి.బాలకృష్ణ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంచి పారిశ్రామికవేత్తను కోల్పోవడం బాధాకరం : యార్లగడ్డ



గన్నవరం, ఎల్లో సింగం

విలువలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న మంచి పారిశ్రామికవేత్త ముక్కామల సురేంద్రబాబు ఆకస్మిక మరణం బాధాకరమని, ఆయన లేని లోటు పారిశ్రామిక రంగానికి, తెలుగుదేశం పార్టీకి తీర్చలేనిదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఇటీవల మరణించిన సురేంద్రబాబు సంస్మరణ సభ శనివారం ఉదయం గన్నవరంలోని ఏపీ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావ్ సురేంద్రబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రసంగిస్తూ కుగ్రామం నుంచి వచ్చి పారిశ్రామిక రంగంలో చెరగని ముద్ర వేసిన సురేంద్రబాబు చిరస్మరణీయుడు అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దూరంగా ఉన్న పారిశ్రామికవేత్తలతో సహా అనేక మంది అధికారం వచ్చిన వెంటనే మేము మీ పార్టీ అంటూ అధికార పార్టీవైపు రావడం సహజంగా చూస్తుంటామని, కానీ సురేంద్రబాబు 2024 ఎన్నికల్లో తనకు బహిరంగ మద్దతు ప్రకటించి తన విజయం కోసం ఎంతగానో కష్టపడ్డారని గుర్తు చేసుకున్నారు. ఆయనకు ఏదైనా అవసరమైతే ఫోన్లో చెప్పమన్నా చెప్పకుండా నేరుగా వచ్చి కలిసి మాట్లాడటం ఆయన సంస్కారానికి నిదర్శనంగా యార్లగడ్డ పేర్కొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సురేంద్రబాబు లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని, సురేంద్రబాబు ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, కామినేని శ్రీనివాస్ తదితరులు సురేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

## స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుసింగం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మండలంలోని ప్రజలు అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్ నందు చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్కు అప్లై చేసిన వారికి చెక్కులు రావడం జరిగింది. అట్టి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెలం వెంకట్రావు చేతుల మీదగా సంబంధితులకు అందజేయడం జరిగింది.చెక్కుల పొందిన వారి కుటుంబసభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి, నిత్యం ప్రజలకు సేవ చేస్తూ, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చెక్కులు అందజేసిన సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు,



మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హొళగుంద మండలానికి ట్రైనింగ్ ఐఏఎస్ లు



హొళగుంద ఎల్లో సింగం న్యూస్

హొళగుంద మండల కేంద్రానికి శనివారం శిక్షణ నిమిత్తం ఐఏఎస్ లు హొళగుంద సచివాలయం -2 కు రాత్రికి చేరుకున్నారు. వారిని మేజర్ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, మరియు నీతి ఆయోగ్ రవిశంకర్ తదితరులు పూలమాలతో ఘనంగా సత్కరించి ఆహ్వానం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ నీతి ఆయోగ్ లోని ఆస్పిరేషన్ బ్లాక్ లో భాగంగా ఐఏఎస్ లకు హొళగుంద మండలంలోని వివిధ సమస్యలపై పరిశీలన జరిపి వాటి వాటి వివరాలను తమ శిక్షణలో ఉపయోగించుకుంటారని వారు తెలిపారు. వారు ముఖ్యంగా మూడు రోజులపాటు మండలంలోని వివిధ గ్రామాలను సందర్శించి పరిశీలనలు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ లు శివం సింగ్ (యు.పి.) శివాని (యు.పి)శివణేందరణ్ (తమిళనాడు)మైఖేల్ (కేరళ),నిధియా (కేరళ)ఆల్ఫ్రెడ్ (కేరళ) తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం మండలంలో స్థానిక ఎమ్మెల్యే డా" తెల్లం వెంకట్రావు పర్యటన.

## రైతులకు త్రీఫేస్ కరెంట్ లైన్ ప్రారంభోత్సవం మరియు నూతన సిసి రోడ్ నిర్మాణాలకు శంకుస్థాపనలు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

దుమ్ముగూడెం మండలం బి కొత్తగూడెం, వైట్ నాగారం గ్రామాల రైతులకు నూతన త్రీఫేస్ కరెంట్ లైన్ ఎమ్మెల్యే ప్రారంభించారు. దీని ద్వారా 130 రైతులు లబ్ధి పొందనున్నారు. అనంతరం బి కొత్తగూడెం గ్రామంలో 30 లక్షల నూతన సిసి రోడ్ల నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టారు, అనంతరం ఎమ్మెల్యే కమలాపురం గ్రామంలో పర్యటించి, నూతన త్రి ఫేస్ కరెంటు లైన్ ప్రారంభించారు, దీని ద్వారా 30 మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి దుమ్ముగూడెం మండలంలో రైతులు త్రీఫేస్ కరెంట్ లేక చాలా ఇబ్బందులకు గురయ్యారు, గత ఐదు సంవత్సరాల నుంచి రైతులు త్రీఫేస్ కరెంటుకు డీడీలు కడుతున్న గాని వారికి లైన్లు ఏర్పాటు చేయలేదని, నేను ఎమ్మెల్యేగా గెలిచాక కరెంట్ అధికారులతో మాట్లాడి అధికారులతో సమన్వయంతో రైతులకు త్రీఫేస్ కరెంటు లైన్ ఏర్పాటు చేయడం జరిగింది, దీని ద్వారా రైతులు మంచిగా పంటలు పండించుకోవాలని,అలానే త్రీఫేస్ కరెంటు లైన్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, మండలంలో మారుమూల ప్రాంతాల రైతులకు



కూడా త్రీఫేస్ కరెంటు ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటానని ఆయన అన్నారు.అనంతరం కమలాపురం పంచాయితీలోని ప్రజా సమస్యలు పై అధికారులతో, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్.

ఏలూరు జిల్లా
ఎల్లో సింగం



కుక్కునూరు మండల పరిధిలోని సీతారామనగరం గ్రామ పంచాయతీ పరిధిలోని కిన్నెర సాని వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా తెలంగాణ రాష్ట్ర పరిధిదిలోని బూర్గంపహాడ్ మండల పరిధికి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న క్రమంలో నవంబర్ 7 రాత్రి సుమారు 11 గంటల సమయంలో టీఎస్ 28 టీ ఏ ఇంజన్ 7940 టీఎస్ 28 టీ ఏ 7940 ట్రైలర్ నెంబర్ గల ట్రక్కును అదుపులోకి తీసుకొని బూర్గంపహడ్ గ్రామానికి చెందిన దేగల తిరుమలరావు తండ్రి చిన్న మూర్తి నిరుడు సతీష్ తండ్రి వీరయ్య అనువారి పై, సీఐ రమేష్ బాబు ఆదేశానుసారం కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగిందని కుక్కునూరు ఎస్ ఐ రాజారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా ఆంధ్రా సరిహద్దు నుండి ఇసుకను తెలంగాణ కి తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బందితో పాటు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయి క్రిడా పోటిలు

సీతంపేట నవంబర్ 8(ఎల్లో సింగం)

సీతంపేట ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమ పాఠశాలలవిద్యార్థులకు శనివారం ఐటిడిఎ జిల్లాస్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ నిర్వహించారు.ఈ క్రీడల్లో ఐటిడిఎ పరిధిలో గల మూడు క్లస్టర్ల నుంచి గిరిజన ఆశ్రమ, సంక్షేమపాఠశాలల నుంచి సుమారు 150 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు.కబడ్డీ, వాలీబాల్, ఆర్చరీ, జావెలిన్ త్రో విభాగాల్లో పోటీలు జరిగాయి. ఈపోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులువిశాఖపట్నంలో జరుగు రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీల్లో



పాల్గొంటారు.కార్యక్రమంలో ఐటిడిఎ స్పోర్ట్స్ ఇన్చార్జ్ జాకబ్ దయానంద్, పీడీలు, పిఇటిలుపాల్గొన్నారు.

# తిరుపతి రైల్వే స్టేషన్ సుదర్శన్ ఆటో స్టాండ్ సందర్శన

## డ్రైవర్లతో నేరుగా సంభాషించిన డా. కొడూరు బాలసుబ్రహ్మణ్యం



తిరుపతి (ఎల్లో సింగం)
తిరుపతి పట్టణంలో ప్రజా సమస్యలను నేరుగా విని పరిష్కారం చూపే దిశగా తెలుగు దేశం పార్టీ నేతలు కృషి చేస్తున్నారు.
ఆ దిశలో భాగంగా ఈ రోజు తిరుపతి రైల్వే స్టేషన్ పరిసరంలోని సుదర్శన్ ఆటో స్టాండు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. కొడూరు బాలసుబ్రహ్మణ్యం, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి పెరుమాల్ మాధు,మరియు ఖాజా కలిసి సందర్శించారు.సందర్శన సందర్భంగా వారు ఆటో డ్రైవర్లు మరియు ఆటో యూనియన్ సభ్యులతో స్నేహపూర్వకంగా పరిచయం అయ్యారు.డ్రైవర్లు తమ రోజువారీ సమస్యలను, ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు ముఖ్యంగా పార్కింగ్ సమస్యలు, ప్రయాణికుల భద్రత, కొంతమంది అక్రమంగా నిర్మించుకున్న షాపులు వల్ల ట్రాఫిక్ పెరిగి ఇబ్బందులు పడుతున్నామని త్వరలోనే అక్రమంగా నిర్మించుకున్న షాపులను తొలగించి ట్రాఫిక్ సమస్యల నుంచి విముక్తి కలిగేలా చూడాలని ప్రస్తావించారు.డా. కొడూరు బాలసుబ్రహ్మణ్యం ప్రతి ఒక్కరి మాటను శ్రద్ధగా విని, వారి సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రమంగా ఉన్న షాపుల పైన మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు చేపట్టేలా హామీ ఇచ్చారు.ఆటో డ్రైవర్లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల రాకపోకల్లో వారి సేవలు ఎంతో విలువైనవని ఆయన గుర్తుచేశారు.ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం ద్వారానే మంచి పాలన సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.తరువాత కొత్తగా నిర్మిత తిరుపతి రైల్వే స్టేషన్ భవనంను కూడా సందర్శించారు.డా. బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తిరుపతి వంటి యాత్రా నగరంలో రైల్వే స్టేషన్ సదుపాయాలు అత్యంత ప్రాధాన్యం కలిగినవి. ప్రయాణికుల సౌకర్యం, ఆటో డ్రైవర్ల భవిష్యత్తు రెండూ సమానంగా అభివృద్ధి చెందాలి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు దేశం నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.పజల సమస్యలను విని వాటికి పరిష్కారం చూపించేందుకు తెలుగు దేశం నాయకత్వం ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# మిట్టపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**-కారు, బైక్ ఢీ: యువకుడికి తీవ్ర గాయాలు - తిరుపతికి తరలింపు**

**-చిట్వేల్-రాజంపేట ప్రధాన రహదారిపై ఘటనబీ చిట్వేల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**

చిట్వేల్, నవంబర్ 8: 6ఎల్లో సింగం ప్రతినిధి
చిట్వేల్%-% రాజంపేట ప్రధాన రహదారిపై శనివారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి.శనివారం మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.మిట్టపల్లి క్రాస్ రోడ్డు వద్ద మిట్టపల్లి గ్రామానికి చెందిన మోటార్ సైకిల్ రైడర్ జడ్డా శివయ్య తన మోటార్ సైకిల్‌పై చిట్వేల్ టౌన్ వైపు వస్తున్నారు.అదే సమయంలో, చిట్వేల్ నుండి రాజంపేట వైపుకు వెళ్తున్న ఒక షిఫ్ట్ కారున, దాని డ్రైవర్ దుర్గా శంకర్ (కడప టౌన్ వాసి) అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చారు.ఈ క్రమంలో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.

**-యువకుడికి తీవ్ర గాయాలు**
ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్ రైడర్ అయిన జడ్డా శివయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన కుడి కాలు పాదం నుజ్జు నుజ్జు అయితీవ్ర రక్తస్రావం జరిగింది.
ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న శివయ్య తండ్రి భాస్కర్ మరియు బంధువులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. శివయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో, వారు తక్షణమే ప్రైవేటు వాహనంలో చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు. ప్రస్తుతం శివయ్య తిరుపతిలోని రమాదేవి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.

**-పోలీసు కేసు నమోదు**
గాయపడిన శివయ్య తండ్రి భాస్కర్ జరిగిన ప్రమాదంపై చిట్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన ఏఎస్ఐ యంగయ్య కారు డ్రైవర్ దుర్గా శంకర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలను పూర్తి స్థాయిలో విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





# ఆర్టీసీ బస్సు రూటు డైవర్షన్ కోసం సర్వే చేసిన ఆర్టీసీ అధికారులు

హొళగుంద ఎల్లో సింగం న్యూస్
ఆర్టీసీ డైలీ రూట్ బస్సులు రోజు వచ్చే రూట్ కాకుండా తమ రూటు ను డైవర్షన్ చేయాలంటూ ఆర్టిసి డ్రైవర్లు కండక్టర్లు ఆయా యూనియన్లకు ఇచ్చిన వినతి మేరకు శనివారం ఆర్టీసీ అధికారులు రూట్ సర్వే కోసం హొలగుండకు వచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ.. ఆదోని నుండి ధనాపురం వరకు 16 నిమిషాలలో బస్సు వచ్చిందని, అక్కడినుండి సుమారు 27 కిలోమీటర్ల దారిని ఎక్కడా కూడా ఆపకుండా హొళగుండకు వస్తే గంటన్నర పాటు సమయం పట్టిందని దీంతో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు ఇచ్చిన ఫిర్యాదు నిజమేనని వారు ప్రాథమిక అంచులను వేశారు. అంతేకాకుండా ధనాపురం నుండి హెబ్బటం మీదుగా హొళగుందకు రావడానికి రహదారి పూర్తిగా గుంతల మయం కావడంతో అసలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అర్థం కాకుండా డ్రైవర్లు సైతం ఈ రహదారి వెంబడి రావాలంటే భయపడుతున్నారని అన్నారు. తాము ప్రాథమికంగా వచ్చి పరిశీలించిన




## భక్త కనకదాస జీవితం ఆదర్శనీయం..

**-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ,ఎల్లో సింగం
భక్త కనకదాస 538వ జయంతిని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కనకదాస జయంతి వేడుకులకు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ హాజరై కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## ఘనంగా సంకటహర చతుర్థి వేడుకలు



చిట్వేల్, నవంబర్ 8 ఎల్లో సింగం ప్రతినిధి
చిట్వేలీ సోమేశ్వర స్వామి ఆలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక స్వామి వారికి అభిషేకం, మహా నైవేద్యం, మంగళ హారతి ఘనంగానిర్వహించగా, అనంత రం స్వామి వారిని పూలతో అద్భుతంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఈ మహా పుణ్య సందర్భంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరై వినాయక స్వామి దర్శించుకున్నారు. భక్తుల నినాదాలతో ఆలయం ప్రతిధ్వనించింది. ఆలయ నిర్వాహకులు పూజా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు.

## కార్తీక మాస శోభతో నక్కలపల్లి శ్రీ భవాని శంకర స్వామి ఆలయం



చిట్వేలి, నవంబర్ 8 ఎల్లో సింగం ప్రతినిధి
నక్కలపల్లి శ్రీ భవాని శంకర స్వామి దేవస్థానంలో కార్తీక మాస శుభ సందర్భంగా పూజా కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు. ప్రదోషకాలంలో శ్రీ భవాని శంకర స్వామి వారికి పంచామృతాభిషేకంఘనంగా జరిపి,భక్తులందరూ హర్షోల్లా సాలతో పాల్గొన్నారు.ఈ క్రమంలో కార్తీక మాసంలోని 18వ రోజు సందర్భంగా స్వామివారికి అరటి పండ్లు మరియు చెర్రీస్‌తో విశేష అలంకరణ చేపట్టారు. పూలతో, ఫలాలతో అలంకరించిన స్వామివారి రూపం భక్తుల హృదయాలను కట్టిపడేసింది. ఆలయం చుట్టూ దీపాలతో ముస్తాబవడంతో భక్తి, భవ్యం, భక్తజన సమూహాలతో ప్రాంగణం నిండిపోయింది.ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య అభిషేకం, నైవేద్యం, దీపారాధన కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో హరహర మహాదేవ్ నినాదాలతో గర్భగుడిని నిండజేశారు. కార్తీక మాసంలో ప్రతి రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు, భక్తుల కోసం ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక ఆనందం పొందారు. ఆలయ వాతావరణం భక్తిరసంతో నిండిపోయింది.

## రిటైర్డ్ ఎస్పీ శేక్షావలికి సంతాపం తెలిపిన దూదేకుల నాయకులు



హొళగుంద ఎల్లో సింగం న్యూస్
మండల కేంద్రమైన హొళగుంద లోని రాజనగర్ కాలనీలో రిటైర్డ్ ఎస్పి షేక్షావలి శనివారం ఉదయం నాలుగు గంటలకు. హైదరాబాదులో. గుండెపోటుతో తుది శ్వాస విడిచిపెట్టడంతో జరిగిందనీ విషయం తెలుసుకున్న దూదేకుల సంఘం నాయకులు స్థానిక రాజనగర్ కాలనీలో రిటైర్డ్ ఎస్పి. షేక్షావలి సంతాపం తెలపడం జరిగిందని వారు తెలిపారు ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారన్నారు అనంతరం రెండు నిమిషాల్లో మౌనం పాటించారన్నారు ఆ దేవుడు చల్లన దీవెనలతో ఆయన స్వర్గంలో ఉండాలని భగవంతున్ని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో దూదేకుల సీనియర్ నాయకుడు. కె పి పిరన్న మసీదు ముత్తవలి మెదలు హుస్సేన్ పీర్ ఎంపీటీసీ. షేక్షావలి. దూదేకులం మండల అధ్యక్షులు. టీ. పి. సాయి భేష్. మసిది ముత్తావలి బడే సాబ్. హెచ్ పి ముదుక బెల్దర్ పిరా గుడుగుంటే సిద్ధప్ప. దూదేకులం యూత్. టీ. పి. దాదావలి. మూల సబ్. నేరనికి రంగన్న. మా భాష. చినిగి. అలాగే దూదేకుల సంఘం నాయకులు పాల్గొన్నారు

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in